ప్రజాశక్తి

ఆదివారం 23 ఫిబ్రవరి 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా

విచ్చలవిడిగా దొంగోట్లు !

ఈడుపుగల్లులో ఒకే వ్యక్తికి 42 ఓట్లు


తాడిగడపలో ఒకరికి 18, మరొకరికి 13 ఓట్లు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఓటర్ల జాబితాలను పారదర్శకంగా రూపొందిస్తున్నామని చెబుతున్న మాటలు నీటిమూటలవుతున్నాయి. ఉమ్మడి కృష్ణా –గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల ఓటర్ల జాబితాను పరిశీలిస్తే ఈ విషయం తేటతెల్లం అవుతోంది. పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గం కంకిపాడు మండలం ఈడుపుగల్లులో ఒకే వ్యక్తి పేరుతో 42 ఓట్లు, మున్సిపల్ కేంద్రమైన తాడిగడప పట్టణంలో 13 ఓట్లు చేర్చడం దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఈ క్రమంలోనే పలు ప్రాంతాల్లో కొందరు పనిగట్టుకుని విచ్చలవిడిగా దొంగ ఓట్లు చేర్చారనే విమర్శలు వస్తున్నాయి. దీని ఆధారంగా పోలింగ్ సమయంలో దొంగ ఓట్లు వేయించాలనే వ్యూహంలో కొందరు ఉన్నట్లు తెలుస్తోంది.

ఓటర్ల జాబితాలో చిత్రాలు

తాడిగడప బాలాజీ నగర్ కనకదుర్గ రెసిడెన్సీ డోర్ నెంబరు 1/16/3 చిరునామాలో రవీంద్రబాబు చందు, తండ్రి రాజారావు చందు పేరుతో ఓటు నమోదైంది. ఓటరు జాబితాలో విద్యార్హతను మారుస్తూ 13 చోట్ల ఓటరుగా నమోదై ఉన్నారు. మూడు చోట్ల ఒకే ఫొటో జత చేశారు. మరోచోట మహిళగా పేర్కొంటూ ఓ మహిళ ఫొటో ఉంచారు. ఇక్కడ "ఇంగ్లీషులో రవీంద్ర బాబు శాయన అని, తెలుగులో రజని కుమారి శాయన" అని, తండ్రి పేరును మళ్లీ రవీంద్రబాబు చందు" అని పేర్కొన్నారు. అలాగే ఈడుపుగల్లుకు చెందిన గురజా ప్రకాష్‌రాజు... పోలవరపు, పొట్లూరి, పచ్చిపాల, షాహిక్... ఇలా ఇంటి పేర్లను మార్చుతూ జాబితాలో 42 చోట్ల ఓటు చేర్చారు. ఈడుపుగల్లు గాంధీనగర్ ప్రాంతంలో షేక్ షరీఫ్ ఓటు నమోదు చేసుకున్నారు. ఆయనకు స్థానికంగా ఓటుతోపాటు గుంటూరులోని ఉర్దూ ఎలిమెంటరీ స్కూల్ పరిధిలోనూ ఓటు నమోదైంది. ఇలా ఆయన పేరుతో ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల్లో 18 చోట్ల ఓటు నమోదైంది. షరీఫ్ సోదరి మనిషా షైక్‌కు ఈడుపుగల్లు గాంధీనగర్‌తోపాటు గుంటూరు కొరికపాడు పార్కు ఆర్‌సిఎం అప్పర్ ప్రయిమరీ స్కూల్ వద్ద ఓటు ఉన్నట్లు సందేశాలు వచ్చాయి. ఓటు వేయడానికి గుంటూరు రావాల్సిందిగా వీరిద్దరికి అభ్యర్థి ఆలపాటి రాజాకు చెందిన నేతలు ఫోన్లు చేశారు. దీంతో వారు అవాక్కయ్యారు. చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.



Sno.	Name of The Elector	Name of Father/ Mother/ Husband	Address (Place of Ordinary Residence)	School / College where Teaching Qualification	DOB/Age as on qualifying Date	Male/ Female /Third gender	EPIC Number of AC (if any)	Photo of The Elector
25	RAVINDRA BABU CHANDU CHANDU రవీంద్ర బాబు చందు	RAJA RAO CHANDU రాజారావు చందు	1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR,, TADIGADAPA 1-16/3, కనకదుర్గ రెసిడెన్సీ, బాలాజీ నగర్, తాడిగడప	MSC	24/07/1961	M		
26	RAVINDRA BABU CHANDU రవీంద్ర బాబు చందు	RAJA RAO CHANDU రాజారావు చందు	1-16/3, 1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR, TADIG, TADIGADAPA 1-16/3, ౧-౧౬/౩, కనకదుర్గ రెసిడెన్సీ, TADIGADAPA	BSC	24/07/1961	M	xnc1372119	
27	RAVINDRA BABU CHANDU CHANDU రవీంద్ర బాబు చందు	RAJA RAO CHANDU రాజారావు చందు	1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR, TADIGADAPA 1-16/3, కనకదుర్గ రెసిడెన్సీ, బాలాజీ నగర్, తాడిగడప	MSC	24/07/1961	M		
28	RAVINDRA BABU SAYANA రజని కుమారి శాయన	RAVINDRA BABU CHANDU రవీంద్ర బాబు చందు	1-16/3, KANAKADURGA RESIDENCY, BALAJI NAGAR, TADIGADAPA 1-16/3, కనకదుర్గ రెసిడెన్సీ, బాలాజీ నగర్, తాడిగడప	B COM	30/07/1967	F		

తాడిగడప చిరునామాలోని రవీంద్రబాబు చందు పేరుతో ఓటర్ల జాబితాలో ఉన్న ఓట్లు , ఫొటోలు

ఏం జరిగింది?

ఎంఎల్‌సి ఎన్నికలకు పట్టభద్రుల ఓట్లు పెద్దసంఖ్యలో చేర్చాలని కూటమి ప్రజాప్రతినిధులకు ఆదేశాలందాయి. పార్టీ, ప్రజాప్రతినిధుల కార్యాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసి పెద్ద సంఖ్యలో ఓట్లను చేర్చారు. ఈనేపథ్యంలోనే గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఎన్నికల్లో పట్టభద్రుల ఓట్లు నమోదయ్యాయి. అనుకూలమైన వ్యక్తుల పేర్లను పోలింగ్ బూత్‌లు, చిరునామాలు మార్పు చేసి అనేక ప్రాంతాల్లో నమోదు చేశారనే విమర్శలు వస్తున్నాయి.

ఎంఎల్‌సి ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 27న జరిగే ఉమ్మడి కష్ణా–గుంటూరు జిల్లాల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేశామని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఇందుకుగాను ఇప్పటికే 224 మంది ప్రిసైడింగ్ అధికారులు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల (ఏపీవో)కు రెండు దశల్లో పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఎన్నికల జనరల్ అబ్జర్వర్ వి.కరుణ.. నియోజకవర్గ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు, సహాయ రిటర్నింగ్ అధికారులతో శనివారం వర్చువల్‌గా సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 112 పోలింగ్ స్టేషన్లకు 112 మంది పీవోలు, 112 మంది ఏపీవోలను నియమించామని తెలిపారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఇద్దరు చొప్పున ఇతర ప్రిసైడింగ్ అధికారుల (ఓపీవో)ను నియమించినట్లు తెలిపారు. మూడు కేటగిరీలకు సంబంధించి రిజర్వ్ కేటగిరీలో 90 మంది సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఒకరు చొప్పున మొత్తం 112 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని వివరించారు. 19 మందిని రిజర్వ్‌లో ఉంచినట్లు తెలిపారు. జిల్లాకు సంబంధించి విజయవాడ, నందిగామ, తిరువూరు డివిజన్లలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్‌లను గుర్తించినట్లు తెలిపారు.

78 కిలోల గంజాయి స్వాధీనం



ప్రజాశక్తి - విజయవాడ : 78 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. మహారాష్ట్రకు చెందిన సచిన్ కద్మ్ అనే కాంట్రాక్టర్ వద్ద అదేరాష్ట్రం ఒసామాబాద్ ప్రాంతానికి చెందిన మానే శేషారావు గత కొంతకాలంగా డ్రైవరుగా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో యజమాని సచిన్... విశాఖపట్నం నుండి గంజాయిని కర్నాటక తీసుకువెళ్లాలని చెప్పాడు. ఎక్కువ డబ్బులకు ఆశపడిన శేషారావు విశాఖపట్నం వెళ్లి అక్కడ సచిన్ చెప్పిన అనకాపల్లికి చెందిన శంకరరావు, నర్సీపట్నంనకు చెందిన రవికుమార్‌లతో మాట్లాడాడు. దీంతో వారు... ఆయిల్ డ్రమ్ముల్లోని సగభాగంలో గంజాయి, మిగిలిన సగ భాగంలో ఆయిల్‌తో నింపిన వాహనాన్ని కర్నాటక తీసుకెళ్లాలని చెప్పారు. వారు చెప్పిన విధంగానే నాలుగు ఆయిల్ డ్రమ్ముల్లో గంజాయి నింపి ట్రక్ అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంలో ఎక్కించి విశాఖపట్నం నుండి హైదరాబాదు వైపుగా కర్నాటక వెళుతుండగా, విజయవాడ సిటీ టాస్క్‌ఫోర్స్ వారికి సమాచారం అందింది. దీంతో గుణదల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇన్నర్ రింగ్‌రోడ్ సమీపంలో వారు వాహనాలు తనిఖీ చేస్తుండగా, అశోక్ లేలాండ్ డోస్త్ వాహనంలో రూ.4 లక్షల విలువైన 78 కిలోల గంజాయి పట్టుబడింది. గంజాయిని, వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్‌ను అరెస్టు చేశారు. మిగిలిన వారు పరారీలో ఉన్నారు. గాంజాయిని పట్టుకోవడంలో టాస్క్‌ఫోర్స్ సిఐ శ్రీధర్ కుమార్, నాగ శ్రీనివాస్, గుణదల సిఐ శ్రీనివాసరావు కీలకంగా వ్యవహరించారు.

పేరుమార్పు / సవరణ

నా కుమార్తె ఎక్త చౌదరి D/o అయుబ్‌ఖాన్ నివాసం : డోర్ నెం. 76-14-95, ప్రియ దర్శిని కాలనీ, భవానీ పురం, విజయవాడ. నా యొక్క కుమార్తె పూర్వపు పేరు **ఎక్త చౌదరి** అని ఆధార్‌లో తప్పుగా నమోదు కాబడినది. ఇప్పుడు కొత్తగా పేరు మార్పు / సవరణ చేయగా ఎక్త ఖాన్ (EKTA KHAN) D/o అయూబ్‌ఖాన్ (AYUB KHAN) గా మార్పు చేయడం జరిగినది. నేటి నుండి నా కుమార్తె పేరు **ఎక్త ఖాన్ D/o అయూబ్‌ఖాన్ (EKTA KHAN D/o AYUB KHAN)** ఆధార్ మరియు భవిష్యత్ సవరణల కొరకు మార్పు.

పేరుమార్పు / సవరణ

నేను చెన్నా లక్ష్మి భార్గవి W/o Ch. (లేట్) నరసింహమూర్తి, నివాసం : డోర్ నెం. 6-5-19, ఏనుగుల అంజయ్య వీధి, మసీదు ఎదురుగా, టైలర్‌పేట, విజయవాడ.

ప్రస్తుతం నా ఆధార్‌లో నా పేరు **చెన్నా లక్ష్మి భార్గవి** అని నమోదు కాబడ్డది. కాని నా యొక్క విద్యార్హతల సర్టిఫికెట్‌లో నా పేరు ధనాల భార్గవి D/o ధనాల వెంకట గంగరాజు అని నమోదు కాబడ్డది. ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా చెన్నా లక్ష్మిభార్గవి, W/o (Late) Ch.నరసింహమూర్తి, మరియు ధనాల భార్గవి D/o ధనాల వెంకట గంగరాజు **(CHENNA LAKSHMI BHARGAVI, W/o (late) CH.NARASIMHA MURTHY, and DHANALA BHARGAVI D/o DHANALA VENKATA GANGA RAJU)** రెండుపేర్లు ఒకటే అని తెలియజేయటం జరిగినది.

ప్రకటన

నా క్లయింటు అయిన యన్.టి.ఆర్.జిల్లా, భీమన్నవారిపేట, విజయవాడ వాస్తవ్యులు అయిన శ్రీ భీమనపల్లి రామచందర్ రావు, తండ్రి: లక్ష్మయ్య గారి సంజాయిషీతో ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటుకు చెందిన యస్.బి.ఐ., మార్కెట్ మొయిన్ బ్రాంచ్, విజయవాడ కు సంబందించిన నా క్లయింటు చే సంతకం చేయబడిన 3 ఖాళీ చెక్కులు నెం:1774 టు 1776 మొత్తము మూడు చెక్కులు మరియు ఒక సంతకం చేయబడిన ఖాళీ ప్రాంశరీ నోటు వారం రోజుల క్రితం తిరువూరు బస్టాండ్ నుండి విజయవాడ కు వెళ్ళు బస్సు ఎక్కుతుండగా పొరపాటున జారి క్రింద పడిపోయినవి. ఆ తరువాత నా క్లయింటు మరలా అచ్చటికి వెళ్ళి చుట్టుప్రక్కల వెతికియున్ననూ వాటి ఆచూకి లభించలేదు. మరియు అవి ఇప్పటి వరకు దొరకలేదు. కావున ఎవరికైన దొరికినచో నా క్లయింటు ఫోన్ నెంబరుకు (సెల్ నెంబరు: 9505857506) లేదా నాకు తెలియపరచగలరు. అటులకాకుండా ఎవరైనా దురుద్దేశపూర్వకంగా లేదా లాభార్జన ఉద్దేశంతో సదరు ఖాళీ చెక్కులు మరియు ఖాళీ ప్రాంశరీ నోటు లను వాడినచో వారి పై నా క్లయింటు తగు క్రిమినల్ సివిల్ చర్యలు తీసుకొనగలరని నా క్లయింటు సంజాయిషి తో తెలియజేయడమైనది.

ఇట్లు
మేకల రవి
న్యాయవాది,తిరువూరు
సెల్:9491958845.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లు భవిరిశెట్టి కృష్ణసందీప్, తండ్రి : శ్రీనివాసరావు, హిందువు, 38 సం॥లు, డోర్ నెం. 13-1-64/1బి, 1వ లైను, గుంటూరు వారితోట, గుంటూరు వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా....

ది. 17-02-2025వ తేదీన నా క్లయింటు విజయవాడ, గురునానక్ కాలనీ నందు గల ఎస్‌బిఐ బ్యాంకునకు లోను నిమిత్తం వచ్చి సదరు బ్యాంకులో పని ముగించుకొని పటమట రైతుబజార్‌కు వెళ్ళి అక్కడ డాక్యుమెంట్లు జిరాక్స్ తీయించుకొనుటకు ప్రయత్నించగా, డాక్యుమెంట్ నెం. 3487/1971 జాయింట్ సబ్ రిజిస్ట్రార్ గుంటూరునకు చెందిన విక్రయ దస్తావేజు కనబడకుండా పోయినది. చుట్టుప్రక్కల విచారించినా ఎలాంటి ప్రయోజనం లేదు. సదరు విషయమై విజయవాడ పటమట పోలీసు వారికి ఫిర్యాదు చేయటం జరిగింది. కావున సదరు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కు నేటి నుంచి వారంరోజుల లోపు తెలియజేయ గలరు. తదుపరి వచ్చు క్లెయిమ్‌లు, జప్తులు, నోటీసులు, కోర్టు ఆర్డర్లు నా క్లయింటును బైండు చేయజాలవు.
విజయవాడ.
ది :22-2-2025

ఇట్లు
<u>SRM ఛాంబర్ ఆఫ్ లా</u>
కిరణ్‌బాబు. తగరం
అడ్వకేట్,
భారత్ గ్యాస్ ఆఫీస్‌రోడ్డు,
ఐటిఐ కాలేజీ ఎదురు, విజయవాడ.
సెల్ : 6300114939

ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ ఫ్యామిలీ కోర్టు జడ్జి కమ్ నాలుగవ అదనపు జిల్లా జడ్జి కోర్టు విజయవాడ.

FCOP. NO: 244 OF 2024

Between:
Chinna Sai Kiran ..... Petitioner
Vs
Chinna Haritha ..... Respondent
To
Chinna Haritha, W/o Ch.Sai Kiran, D/o Garigimilli Venu, 3rd Line, Santhi nagar, Auto nagar, Vijayawada-520 007

పై నెంబర్ గల పిటిషన్ లో మీరు రెస్పాండెంట్ అయి వున్నారు. శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయాలు మీకు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేస్తున్నందున. మీకు నోటీసు అందజేయు నిమిత్తం ఈ పేపర్ పబ్లికేషన్ ద్వారా అందజేయమని శ్రీ కోర్టు వారు ఈ ఆర్డర్ వేసిఉన్నారు. కావున ది: 24-3-2025 వ తేది ఉదయం 10:30 గం.లకు పై తెలిపిన కోర్టులో మీరు గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలియచేయ వలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

(బై ఆర్డర్) ఇట్లు.
పి. చంద్రశేఖర్,
షేక్, నసీమా,
పైపుల రోడ్డు, సింగ్ నగర్,
విజయవాడ.

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జివారి కోర్టు : విజయవాడ.

E.P. No. 96/2022 in O.S. No. 673/2012

Between :
Morla Chandramma .... D.Hr.
Vs
1.Chitti Babu
2. Chimma Vijaya Lakshmi ... JDrs

పై నెంబరు ఇ.పి. బాకీ క్రింద యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థి ది. 11-3-2025వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో వేలం వేయబడును. పాడుకొనదలచిన వారు కోర్టులో హాజరై ముందుగా వేలం షరతులను తెలుసుకొని, వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు :

Building bearing D.No. 18-7-76, Opp. Six Pumps Street, Kaleswara pet, 100 Sq. yards, Vijayawada consists of Ground Floor and First floor (Iron sheets Roof) being bounded by :-
East : Poola Kotaiah House
South : Six Pumps Road,
West : Nagabhushanamma House Property
North : Goli Venkateswarlu House.
D.H.R. Value : Rs. 20,00,000/-
Ameena Value : Rs. 18,00,000/-

K.V.Raghava Rao,
Advocate, Vijayawada-2
Dt. 23-2-2025 **Cell : 98482 58876**

ఆప్కాస్‌లోనే విఎంసి కార్మికులు

ప్రజాశక్తి కథనంపై ప్రజారోగ్య విభాగం అధికారి

ప్రజాశక్తి - విజయవాడ : "పారిశుధ్య నిర్వహణ ప్రైవేటీకరణ" శీర్షికతో శనివారం ప్రజాశక్తి ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల టాబ్లాయిడ్ మొదటి పేజీలో ప్రచురితమైన కథనంపై విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు స్పందించారు. విఎంసి ప్రజారోగ్య విభాగంలో పారిశుధ్య పనులు నిర్వహించేందుకు నగరంలోని 64 డివిజన్లలో మొత్తం 3,454 మంది ఆప్కాస్ కింద ఉన్నారని ఆ విభాగం ప్రధాన వైద్యశాఖాధికారి ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆప్కాస్ వ్యవస్థను రద్దు చేసి కాంట్రాక్టర్లకు అప్పగించే విషయమై ఎటువంటి ఉత్తర్వులూ రాలేదని ఆ ప్రకటనలో పేర్కొన్నారను. ఆప్కాస్ విధానంలో పబ్లిక్ హెల్త్ వర్కర్లతోపాటు వివిధ కేడర్లకు చెందిన ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆప్కాస్ ద్వారానే కార్మికుల నియామకం, వారి వేతనాలు తదితర ప్రక్రియ అంతా నిర్వహిస్తామని తెలిపారు.

IN THE COURT OF THE IX TH ADDL. DISTRICT JUDGE : KRISHNA AT MACHILIPATNAM
M.V.O.P. NO. 35/2019

Between :
Done Venkateswramma and others ....Petitioners
And
Polana Ashok Kumar and others .... Respondents
To,
K.Ramesh Babu, S/o Dharma Rao, Owner of Motor Cycle, AP 16 BQ 2834, D.No. 59-2-1/1, 1st Lane, Ashok Nagar, Vijayawada, NTR District.

పై నెంబరు కేసు M.V.O.P. No. 35/2019 2వ ప్రతివాది అయిన మీకు ది. 3-3-2025నకు వాయిదా వున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయుటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 3-3-2025
మచిలీపట్నం.
ది.22-2-2025

కొండపల్లి వేణుగోపాలరావు
పిటీషనరు తరపు న్యాయవాది.

మహారాజశ్రీ 13వ అదనపు సివిల్‌జడ్జి : నరసరావుపేట
ఎం.వి.ఓ.పి. నెం. 1/2017, ఐ.ఎ. : 823/18

Between :
Chunduri Lazar .... Petitioner
Vs
K.Rama Mohana Rao and 2 others .... Respondents

Address :
R1 : K.Rama Mohan Rao, S/o Chalamaiah, R/o C-1, Vijaya Apartment, Opp. Nirmala Convent, Patamata, Vijayawada (Owner of the Lorry)
R3 : Sardar Baig S/o Ismail Baig, R/o Ramalingeswara Nagar, Krishna Lanka, Vijayawada. (Driver of the Lorry)

PUBLIC NOTICE

పై నెంబరు ఎం.వి.ఓ.పి. నెం. 1/2017, ఐ.ఎ. : 823/18లో పిటీషనర్ ఇందలి రెస్పాండెంట్స్‌పై ఐ.ఎ. : 823/18 దాఖలు చేయగా, పై రెస్పాండెంట్స్ 1, 3లకు ఎన్నిసార్లు బత్తా కట్టిన పై నెంబరులోని రెస్పాండెంట్స్ 1, 3 శ్రీ కోర్టువారు పంపించిన ఐ.ఎ.:823/18 నోటీసు తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుచున్నారు. సదరు విషయాన్ని కోర్టువారి దృష్టికి తీసుకొని వెళ్ళగా శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద సదరు పై పేపరుకు ఆర్డరు ఇచ్చినారు. ఈ రెస్పాండెంట్స్ 1, 3 ది. 4-03-2025 ఉదయం 10-30 గం.లకు సదరు రెస్పాండెంట్స్ 1, 3 గానీ, రెస్పాండెంట్స్ 1, 3 తరపు అడ్వకేటు గానీహాజరై మీ ఆక్షేపనలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

ఇట్లు
సింధుకూరి శ్రీనివాసరావు,
అడ్వకేట్ అండ్ నోటరీ,
నరసరావుపేట. సెల్ :9440219852

ప్రకటన

మహారాజశ్రీ జగ్గయ్యపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు

SOP No. 1/25

Between:
పెరుమాళ్ళ సుగుణ .... పిటీషనర్
వర్సెస్
పెరుమాళ్ళ సౌజన్య .... రెస్పాండెంట్

పై నెంబరు కేసులో పిటీషనర్ కుమారుడు పెరుమాళ్ళ ఏసుపాదంయాక్సిడెంటులో ది.2-7-2023న చిల్లకల్లు పోలీస్‌స్టేషన్ పరిధిలో మరణించినాడు. పోలీసువారు కేసు నమోదు చేసి ఛార్జిషీటు దాఖలు చేసినారు. ఇదిలా వుండగా పిటీషనర్ కోర్టులో అతనికి ఎస్‌బిఐ బ్యాంకులో PMSBY స్కీమ్ క్రింద అకౌంటు కలిగి వుండి సదరు అకౌంట్ ద్వారా నేషనల్ ఇన్సూరెన్స్‌కు నెలనెలా ప్రీమియం కట్ అవుతున్నది. క్లెయిమ్ మొత్తం రాబట్టు కొనుటకు ఇన్సూరెన్స్ కంపెనీవారు సక్సెషన్ సర్టిఫికెట్ కోర్టు నుండి కోరినందున పిటీషనర్ సదరు పై కేసు వేసివున్నది. వాయిదా ది.8-3-2025న వున్నందున ఎవరికైనా అభ్యంతరాలు వుంటే ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు హాజరై తెలియజేసుకొన వలసినదిగా కోరడమైది.

(బై కోర్ట్ ఆర్డర్)
డి.సంతోష్, అడ్వకేట్,
కాకాని నగర్, జగ్గయ్యపేట.
సెల్ : 9848539692

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు నడికోట శేషమ్మ, భర్త: రాములు (లేటు), హిందు, వయస్సు 73 సం॥లు, డోర్ నెం. 21-105-28, 5వలైన్, శ్రీనగర్ కాలనీ, సత్య నారాయణపురం, విజయవాడ.
2) బొక్కెన వెంకట సుబ్బలక్ష్మి, భర్త : బొక్కెన రఘు, హిందూ, వయస్సు 47 సం॥లు, డోర్ నెం. 4-1, పోరంకి గ్రామం, వైఎస్ఆర్ తాడిగడప మున్సిపాలిటీ, కృష్ణాజిల్లా.
3) అయితరాజు సీతాదేవి, భర్త: అయితరాజు శ్రీనివాసరావు, హిందు, వయస్సు 45 సం॥లు, డోర్ నెం.42-బి-131 వాంబే కాలనీ, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ వారి సంజాయిషీ పొంది ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా...

వీరిలో 1వ వారికి భర్త గారు, 2, 3 వారలకు తండ్రిగారు అయిన నడికోట రాములుగారు తేది 2-10-2024 న ఇంటెస్టేగా మరణించినారు. సదరు రాములు గారికి 1, 2, 3 వారలతో పాటు నడికోట వెంకట సుబ్బారావు అను కుమారుడు కలడని, సదరు వెంకట సుబ్బారావు 17 సం॥ల వయస్సులో 24-01-1998 తేదీన కబేళా సెంటర్, విద్యాధర పురం, విజయవాడ నందు అవివాహితుడిగా మానసిక స్థితి సరిగా లేక ఆత్మహత్య చేసుకున్నారు.

కావున సదరు నడికోట రాములు గారికి పైన తెలిపిన 1, 2, 3 వారలైన శేషమ్మ, సుబ్బలక్ష్మి, సీతాదేవి గార్లు హిందూ వారసత్వ చట్టరీత్యా వారసులని, వీరుగాక మరి ఇతరులు ఎవరూ వారసులు లేరని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. అట్లుగాక మరి ఎవరైనా వారసులు వున్నచో నేటి నుండి 7 రోజుల లోపు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయ గలరు. తదుపరి వచ్చు క్లయిమ్‌లు నా క్లయింట్లను ఏ మాత్రం బైండు చేయజాలవు.
విజయవాడ.
ది :22-2-2025

ఇట్లు
<u>SRM ఛాంబర్ ఆఫ్ లా</u>
కిరణ్‌బాబు. తగరం
అడ్వకేట్,
భారత్ గ్యాస్ ఆఫీస్‌రోడ్డు,
ఐటిఐ కాలేజీ ఎదురు, విజయవాడ.
సెల్ : 6300114939

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम (భారత ప్రభుత్వరంగ సంస్థ)

లబ్బీపేట శాఖ,

డోర్ నెం.39-10-5, వి.యన్.ఆర్ టవర్స్, లబ్బీపేట, విజయవాడ-10
ఫోన్:8928903431, ubin0803430@unionbankofindia.bank

ఇ. వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ప్రకారం ఆస్తుల అమ్మకపు ప్రకటన, స్థిరాస్తుల అమ్మకమునకు సంబంధించి సెక్యూరిటి ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) ప్రకారం.
ఇందు మూలముగా సాధారణ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా ఋణగ్రహీతలకు మరియు హామీదారులకు ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్థిని **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట శాఖ** కు తనఖా పెట్టినారు, ఈ క్రింద ఉదహరించిన ఆస్తిని అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లబ్బీపేట శాఖ** వారు స్వాధీనం చేసుకున్నారు, మీరు బ్యాంకుకు బకాయి పడిన సొమ్ము మరియు వడ్డీ, కాంట్రక్టెడ్ రేటు ప్రకారం ఇతర ఖర్చులతో కూడిన బకాయి చెల్లించనందున అధీకృత అధికారి ఇ-వేలం ద్వారా ఆస్థిని అమ్ముటకు నిర్ణయించడమైనది."ఆస్థి ఎక్కడ ఎలా ఉన్నదో" మరియు "అక్కడ అలానే" అనే పద్దతిలో అమ్మబడును.

ఇ-వేలం తేది. **11-03-2025** సమయం:**12:00 Pm** నుండి **5:00 Pm** వరకు

1) **<u>ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:</u> 1) శ్రీ ధనాల శ్రీనివాసరావు,** తండ్రి: తాతయ్య, **2) శ్రీమతి ధనాల శ్రీదేవి,** భర్త: శ్రీనివాసరావు, డోర్ నెం.5-7/8-19, కె.యల్ రావు పార్క్ వెనుక, చిట్టినగర్, విజయవాడ-520004.
<u>స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1:</u> విజయవాడ, విద్యాధరపురం, చిట్టినగర్, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్,మున్సిపల్ వార్డ్ నెం.5/2, ఆర్.యస్ నెం. 144/5 & 1, డి.నెం.5-7/8-19 సమీపంలో మొత్తం 83.35 చ॥గ॥లలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా. దీనికి హద్దులు: **తూర్పు:** శ్రీమతి డోగిపర్తి భారతిదేవి గారి ఆస్తి, **దక్షిణం:** ఐటమ్ నెం.4 (ఇంటి నెం.1), **పడమర:** 12 అడుగుల జాయింట్ రోడ్, **ఉత్తరం:** దారిరేవుల జార్జి & ఒంగోలు శ్రీనివాసరావు గార్ల ఆస్తి. **<u>షెడ్యూలు-2:</u>** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో 1వ అంతస్తులో 600 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో అన్ని సౌలభ్య హక్కులతో నిర్మించిన రెసిడెన్షియల్ ఫ్లాట్ శ్రీ ధనాల శ్రీనివాసరావు, తండ్రి.తాతయ్య గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** స్టేర్ కేస్ & కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.
ది. **26-11-2024** నాటికి **రూ॥ 14,11,603.80** పై (పద్నాలుగు లక్షల పదకండు వేల ఆరు వందల మూడు మరియు యనభై పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **19,13,000/-** ధరావత్తు ధర రూ. **1,91,300/-**

2) **<u>ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:</u> 1) శ్రీ దేవిరెడ్డి జగదీష్,** తండ్రి: దుర్గారావు, **2) శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), డోర్ నెం.76-8/2-9/2, మానవ్‌మందిర్ రోడ్, భవానిపురం, విజయవాడ, **3) శ్రీ దేవిరెడ్డి శివకుమార్,** తండ్రి: దుర్గారావు, **4) శ్రీ దేవిరెడ్డి దుర్గారావు,** తండ్రి: వెంకటేశ్వర్లు (లేటు), ఫ్లాట్ నెం. జిఎఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్, భవ్య రెసిడెన్సి, గొల్లపూడి గ్రామం, అయ్యప్ప స్వామి గుడి వెనుక, గొల్లపూడి గ్రామ పంచాయితీ, విజయవాడ.
<u>స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1:</u> కృష్ణాజిల్లా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామపంచాయితి, గొల్లపూడి గ్రామం, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. జిఎఫ్-2, ఫ్లాట్ నెం.13 డోర్ నెం.4-43 సమీపంలో సర్వే నెం.553/4 కలిగి మొత్తం 232.27 చ॥గ॥ల లేదా 196.42 చ॥మీ॥లలో 38.7 చ॥గ॥ల లేదా 32.358 చ॥ల॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** గాడె రత్న కుమారి గారికి చెందిన ప్లాట్ నెం.1, **దక్షిణం:** చిట్టినేని సీతయ్య & ఇతరుల ఆస్తి, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడ్, **ఉత్తరం:** ప్లాటు నెం.12. **<u>షెడ్యూలు-2:</u>** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "భవ్య రెసిడెన్సి" ఫ్లాట్ నెం.జియఫ్-2, గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించబడిన అపార్ట్‌మెంట్స్ ఈ దిగువ హద్దులులో: **తూర్పు:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** కామన్ కారిడార్, **ఉత్తరం:**ఓపెన్ టు స్కై, పైన నాలుగు హద్దులతో కలిగిన ఫ్లాట్‌తో పాటు 916 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 40 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో కామన్ ఏరియా.
ది. **26-11-2024** నాటికి **రూ॥ 14,97,720.21** పై (పద్నాలుగు లక్షల తొంబై ఏడు వేల ఏడు వందల ఇరవై మరియు ఇరవై ఒక్క పైసలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **22,76,000/-** ధరావత్తు ధర రూ. **2,27,600/-**

3) **<u>ఋణగ్రహీత & హామీదారుల పేర్లు మరియు చిరునామా:</u> 1) శ్రీమతి కొమ్ము లక్ష్మీ,** భర్త: వెంకట సత్య రామ ప్రసాద్, **2) శ్రీ కొమ్ము వెంకట సత్య రామ ప్రసాద్,** తండ్రి: నాగేశ్వరరావు, డోర్ నెం.23-24।54, సి-బ్లాక్, పెంట్ హౌస్, 3వ ఫ్లోర్, సాయి శ్యామ సుందర నిలయం, బ్రహ్మయ్య పంతులు రోడ్, సత్యనారాయణపురం, విజయవాడ-520011.
<u>స్థిరాస్థి వివరములు: షెడ్యూలు-1:</u> విజయవాడ, సత్యనారాయణపురం, బ్రహ్మయ్య పంతులు రోడ్డు, విజయవాడ మున్సిపల్ వార్డు నెం.21/1, ప్రస్తుత వార్డు నెం.13, రెవెన్యూ వార్డు నెం.8, డోర్ నెం.23-24-54 & 54ఎ (పాతది), డోర్ నెం.23-24-53 (కొత్తది), అసెస్‌మెంట్ నెం.17988ఎ/8 (పాతది),అసెస్‌మెంట్ నెం.435409 (కొత్తది) కలిగి మొత్తం 245.52 చ॥గ॥ల లేదా 205.28 చ॥మీ॥లలో 16 చ॥గ॥ల లేదా 13.37 చ॥ల॥ల అవిభాజ్యపు ఖాళీ స్థలం. దీనికి హద్దులు: **తూర్పు:** తూపర్ని వెంకటాచుర్యులు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం:** భగవానదాసు గారి బౌండరి వాలు, **పడమర:** మూరబోయిన చంద్రరావు **ఉత్తరం:** మున్సిపల్ రోడ్డు. **<u>షెడ్యూలు-2:</u>** పైన పేర్కొన్న షెడ్యూల్-1లో, "సాయి శ్యామ సుందర నిలయం" 3వ ఫ్లోర్‌లో నిర్మించబడిన రెసిడెన్సియల్ ఫ్లాటు మరియు 459.55 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 20 అడుగుల కామన్ ఏరియా, 20 అడుగుల పార్కింగు ఏరియా శ్రీమతి కొమ్ము లక్ష్మి భర్త. వెంకట సత్య రామ ప్రసాదు గారికి చెందినది. దీనికి హద్దులు: **తూర్పు:** మెట్లు మరియు కారిడార్, **దక్షిణం:** ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:**ఓపెన్ టు స్కై.
ది. **26-11-2024** నాటికి **రూ॥ 9,45,303/-** (తొమ్మిది లక్షల నలభై ఐదు వేల మూడు వందల మూడు రుపాయిలు మాత్రమే)
రిజర్వు ధర రూ. **12,39,000/-** ధరావత్తు ధర రూ. **1,23,900/-**

ఆస్థి అమ్మకం యొక్క నియమ నిభంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ **www.unionbankofindia.co.in** and **www.baanknet.com**నందు చూడగలరు.అధీకృత అధికారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తి గల బిడ్డర్లు ఆస్థి పరిశీలన కోసం అధీకృత అధికారి/ఛీఫ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు ఫోన్ నెం. **9440030202 (M)**, బ్రాంచ్ మెయిల్ ఐడి: **ubin0803430@unionbankofindia.bank** నందు చూడగలరు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదిన ఇ-వేలం అమ్మకము నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీతలు మరియు హామీదారులకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : **11-02-2025** **సం/- అధీకృత అధికారి**
ప్రదేశం : **విజయవాడ** **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

ప్రచారం ఉధృతం

- ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారానికి మరో రెండు రోజులే గడువు
- ఉద్యమ అభ్యర్థిగా లక్ష్మణరావుకు పెరుగుతున్న విశాల మద్దతు
- సర్వశక్తులూ ఒడ్డుతున్న ఆలపాటి



ప్రచారంలో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న జరగనుంది. మరో రెండ్రోజుల్లో ఎన్నికల ప్రచారం ముగియనుండడంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని ఉధృతం చేయడంతోపాటు ఇంటింటి ప్రచారంపై దృష్టి సారించారు.

ఈ ఎన్నికల్లో రెండు జిల్లాల పరిధిలో 33 నియోజకవర్గాల్లో 3,47,116 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 483 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ ఏర్పాట్లలోఅధికారులు తలమునకలై ఉన్నారు. మరోవైపు ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. విస్తీర్ణం ఎక్కువగా ఉండటం వల్ల అభ్యర్థులు నేరుగా ఎక్కువ మంది ఓటర్లను కలవలేకపోతున్నారు. దీంతో వారి తరపున పలు ప్రజా సంఘాలు, అభిమానులు, సానుభూతిపరులు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి తమ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరుతున్నారు.

ఎన్నికల్లో 25 మంది అభ్యర్థులు బరిలో ఉన్నా పధాన పోటీ పిడిఎఫ్ అభ్యర్థి అయిన సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మధ్యే నెలకొంది. 14 ఏళ్లు ఎమ్మెల్సీగా పనిచేస్తున్న లక్ష్మణరావు వివాదాలకు దూరంగా ఉంటూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని, పలు సమస్యలపై శాసన మండలిలో ప్రస్తావించడంతోపాటు ప్రత్యక్ష ఉద్యమాల్లోనూ పాల్గొంటారని పేరుంది. అంతేగాక నిజాయితీగా పనిచేయడం, వివిధ తరగతుల ప్రజా సమస్యలపై వివిధ వేదికలపై స్పందించడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం వల్ల ప్రజలతో ఉన్న సత్సంబంధాలు లక్ష్మణరావుకు కలిసి వచ్చే అంశంగా చెబుతున్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు కార్పొరేట్ సంస్థల నిర్వాహకుడిగా అర్థబలం, అంగబలంతో ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు తనకు మద్దతిస్తున్న వివిధ సంఘాల నాయకులు, సంఘాల సభ్యులు కూడా ఓటర్లను కలిసి తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలనికోరుతున్నారు. ఆయనకు ఇప్పటికే వివిధ ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు, నిరుద్యోగులు మద్దతు ప్రకటించారు. వీరితోపాటు రైతులు, కౌలు రైతులు, చేనేత కార్మికులు, స్కీం వర్కర్లు ఇలా అనేక రంగాలకు చెందిన వారి సమస్యల పరిష్కారం కోసం లక్ష్మణరావు కృషి వల్ల ఆయా తరగతుల ఓటర్లలో సానుకూలత ఏర్పడింది.

ఉద్యోగులకు పాత పెన్షన్ పథకం (ఒపిఎస్) పునరుద్ధరణకు ఉద్యమించడం ఉద్యోగ వర్గాల్లో సానుకూల దృక్పథాన్ని నింపింది. మన కోసం పోరాడే వ్యక్తి లక్ష్మణరావు అనే పేరును ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక వర్గాలతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డిఎస్‌సి అభ్యర్థులలో ఏర్పడింది.

ప్రధానంగా పట్టభద్రులైన నిరుద్యోగ ఉపాధ్యాయులకు డిఎస్‌సి నోటికేషన్ ఇప్పటివరకు జారీ కాకపోవడం కూడా ఆయా తరగతుల ప్రజల్లో అసంతృప్తికి దారితీసింది. జూన్ 12న సిఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సిఎం చంద్రబాబు తొలి సంతకం మెగా డిఎస్‌పిపై చేసినా ఇంత వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదని వారు ఆందోళనగా ఉన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ రాలేదు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయడంలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్ ద్వారా సకాలంలో వేతనాలు వస్తుంటే అప్కాస్ రద్దు చేస్తారన్న ప్రచారం టిడిపి అభ్యర్థి ఆలపాటికి ప్రతికూల అంశంగా మారుతోంది. 2020కి ముందు ఉన్న పద్ధతిలో మళ్లీ ప్రైవేటు ఏజెన్సీల ద్వారా జీతాలు ఇచ్చేపద్ధతి తెస్తారా అనే అనుమానం ఔట్ సోర్సింగ్ ఉద్యోగ వర్గాల్లో నెలకొంది. ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పిఆర్‌సి, ఐఆర్ ప్రకటనకు సంబంధించిన అంశాలపై ఇంత వరకు కదలిక లేదని ఆయా తరగతుల ప్రజల్లో నెలకొన్న అసంతృప్తి ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

బైక్ చోరీ కేసులో యువకుడు అరెస్టు

ప్రజాశక్తి-గన్నవరం : లిఫ్ట్ అడిగి, నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్ళి కత్తితో బెదిరించి బైక్ దొంగిలించుకుపోయిన కేసులో నిందితుడ్ని ఆత్కూరు పోలీసులు అరెస్టు చేశారు. ఎన్టీఆర్ జిల్లా ఏ కొండూరు తండాకి చెందిన బానావత్ మురళీ నాయక్ వ్యసనాలకు బానిసై దొంగతనాలకు అలవాటుపడ్డాడు. ఇప్పటి వరకు సుమారు పాతిక నేరాలు చేసి ఏ కొండూరు, విస్సన్నపేట, మధిర, సత్తుపల్లి, కొత్తగూడెం, తల్లాడ పోలీస్ స్టేషన్ లలో కేసులు అవ్వడంతో జైలుకి కూడా వెళ్లి వచ్చాడు. రెండు నెలల క్రితం ఖమ్మం జైలు నుండి విడుదలైన మురళీ నాయక్ ఈ నెల 20 న రాత్రి పెదవుటపల్లి రైల్వే గేటు వద్ద మాటు వేసి ఉండగా, కంకిపాడు మండలం ఉప్పులూరు కు చెందిన గుణదల ప్రమోద్ బైక్ వేసి ఆగిరిపల్లి వైపు వెళ్ళడం గమనించి, లిఫ్ట్ కావాలని బండి ఆపి ఎక్కాడు. పోలవరం కాలువ కట్ట వద్ద వెళ్ళగానే తను బహిర్భూమికి వెళ్ళాలని ప్రమోద్ ను బండి పక్కకు ఆపించాడు. తదుపరి ఆ వెంటనే తను తెచ్చుకున్న కత్తితో బెదిరించి బండి దొంగిలించుకొని పారిపోయాడు. దానిపై ప్రమోద్ అదే రోజు రాత్రి ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేసిన హెడ్ కానిస్టేబుల్ కిషోర్ దర్యాప్తు చేపట్టి, సాంకేతిక సహకారంతో నిందితుని ఆచూకీ తెలుసుకొని శనివారం నిందితుడ్ని అదుపులోకి తీసుకొని దొంగిలించిన మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో నిందితుడిని గన్నవరం సబ్ జైలుకి తరలించారు.

పిచ్చిమొక్కలు తొలగింపు



ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని చిట్టూర్పు గ్రామంలో స్వచ్ఛ కార్యక్రమాల్లో భాగంగా మిషన్ సహాయంతో పిచ్చి చెట్లను తొలగింపు చర్యలు శనివారం చేపట్టారు. గ్రామంలో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించి రహదారి వెంబడి ఉన్న చెత్తాచెదారంతో పాటు పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కష్ణవేణి మాట్లాడుతూ స్వచ్ఛ చిట్టూర్పు కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గూడపాటి వెంకటేశ్వరరావు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలి : కలెక్టర్



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రకృతి వ్యవసాయం వల్ల పొందే లాభాలను గ్రామాలలోని రైతులకు అవగాహన కల్పించి వారిని ప్రకతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం వ్యవసాయ, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో డివిజన్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం (సెర్ప్) సిబ్బందికి ప్రకృతి వ్యవసాయంపై నిర్వహించిన అవగాహన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2025 ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రకృతి వ్యవసాయం వైపు రైతులను సన్నద్ధం చేసేందుకు చేపట్టవలసిన కార్యక్రమాలపై సంబంధిత అధికారులకు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే తక్కువ విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేపట్టిన రైతులకు మరింత అవగాహన కల్పించి ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసేలా చూడాలన్నారు. వీరితోపాటు రసాయనిక పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ప్రకతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలని సూచించారు. దీనికోసం వ్యవసాయ, ఉద్యాన అధికారులతో పాటు సెర్ప్ సిబ్బంది మండలం, గ్రామస్థాయిలో రైతులు, డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశాలు నిర్వహించాలని, ఇంటింటికి తిరిగి దాని ప్రయోజనాలను వివరించాలన్నారు. అదే విధంగా రైతులు పచ్చిరొట్ట మాత్రమే కాకుండా పొలంలో నవధాన్యాలను చల్లుకొని నేలను మరింత సారవంతంగా మార్చుకోవచ్చని, తద్వారా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించుకోవచ్చని, దీనిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు.సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రకతి వ్యవసాయ డిపిఎం పార్థసారథి, వ్యవసాయ, ఉద్యాన శాఖల జిల్లా అధికారులు ఎన్ పద్మావతి, జె జ్యోతి, మార్క్ ఫెడ్ డీఎం మురళీ కిషోర్, మండల వ్యవసాయ, ఉద్యాన అధికారులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.


9వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కేంద్ర కార్యాలయ సర్క్యులర్కు విరుద్ధంగా జరిపిన చార్జీ కౌన్సిలింగ్ ప్రక్రియ రద్దుచేసి, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ బస్ స్టాండ్ ఆవరణలో పీటీడీ ఉద్యోగులు చేపట్టిన రిలేదీక్ష శనివారం 9వ రోజుకు చేరుకుంది. నేషన ల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షను జిల్లా వర్కింగ్ ప్రె సిడెంట్ ఆవుల శ్రీనివాసరావు, కమిటీ సభ్యుడు డీకే రావు ప్రారంభించారు. డీపీటీఓ చొరవచూపి డిపోలో నిబంధనలకు వ్యతిరేకంగా నోటీస్ బోర్డు మార్చివేసిన అధికారులు, సూపర్వైజర్లపై చర్యలు తీసుకుని, చార్జ్ కౌన్సిలింగ్ రద్దుచేయాలని, అదేవిదంగా దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీనియర్ సభ్యుడు ఏఎన్ రావు, క్రియాశీలక సభ్యుడు రవీంద్రబాబు దీక్షలో పాల్గొనగా విజయవాడ మెయిన్ పో సెక్రటరీ కేటీ రావు, ఆనంద్, రాజు, మోహన్, యుఎం రావు, సీతారామయ్య, స్థానిక డిపో కార్యదర్శి పీఎం కష్ణ, కోశాధికారి బీఎస్ రావు, పిచ్చయ్య, షఫీ, జయలక్ష్మి, పార్వతి పాల్గొన్నారు.

వ్యర్థాల నుంచి సంపద సృష్టిపై శిక్షణ



ప్రజాశక్తి-ఉయ్యూరు : ఇంటింటా చెత్త సేకరణ సందర్భంగా తడి పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎల్పీఓ సంపత్‌కుమారి అన్నా రు. క్లాప్ మిత్రలకు సూచిం చారు. ఘన వ్యర్థ పదార్థాల నుంచి సంపద సష్టించడంపై ఉయ్యూరు, పమిడిముక్కల, పెదపారుపూడి మండలాల క్లాప్ మిత్రలకు ఒక రోజు శిక్షణ పెదఓగిరాలలో శనివారం నిర్వహిచారు. ఇంటిటికి వెళ్లి చెత్త సేకరించి సంపద తయారీ కేంద్రాల వద్ద తడి పొడి చెత్తగా వేరుచేసే విధాన ్న కాకుండా ప్రజల వద్దనుంచి సేకరించే సమయంలో క్లాప్ మిత్రలు తడి పొడిగా సే కరించేందుకు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లవద్దనే చెత్త వేరు చేసే విధానం పై ఈసందర్భంగా క్లాప్ మిత్రలకు అవగా హన కల్పించారు. ఉయ్యూరు మండల ప్రత్యేక అధికారి జె జ్యోతి, ఎంపీడీఓ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



కంకిపాడులో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-కంకిపాడు : లయన్స్ క్లబ్ కంకిపాడు ఆధ్వర్యంలో శనివారం స్మైల్ లైఫ్ కేర్ హాస్పిటల్ వద్ద నిర్వహించిన వైద్య శిబిరంను లయన్స్ క్లబ్ కంకిపాడు అధ్యక్షులు వన్నాల శివరామకష్ణ ప్రారంభించారు. దాదాపు 500 మంది కి లైఫ్ కేర్ హాస్పిటల్ సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో క్లబ్ ఆర్ సి బండి జ్యోతి, ప్రతినిధులు మద్దుల గోవింద్, బండి నాంచారయ్య యుగంధర్, ఎన్ నీహార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిఖరాన్ని శనివారం నిర్వహించారు.కేర్ టు యాక్షన్ సంస్థ వారు సుధా ఫర్టిలిటీ హాస్పిటల్ బందం వారిచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో గైనకాలజీ, చిల్డ్రన్ వైద్యులు, అర్థోపెడిక్, జనరల్ పరీక్షలు, షుగర్ బీపీ పరీక్షలు నిర్వహించి 45 మందికి ఉచితముగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ వైపిసి ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు పెరుమాళ్ళు, నవాబు, పరంధామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యులు

ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - భవానీపురం : పేద, మధ్యతరగతి ప్రజల కోసం శ్రీ భవాని హాస్పిటల్లో ఈ నెల 15 తేదీ నుంచి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరానికి విశేష స్పందన లభిస్తోందని శ్రీ భవాని హాస్పిటల్‌కి చెందిన వైద్య బృందం తెలిపింది. శనివారం సాయంత్రం భవానీపురంలోని శ్రీ భవాని హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు వైద్యులు మాట్లాడుతూ ఉచిత వైద్యశిబిరంలో తాము చేస్తున్న పరీక్షల్లో పలువురు పేషెంట్లకు వివిధ రకాల వ్యాధులు ఉన్నట్లు కూడా గమనించినట్లు తెలిపారు. దీనిపై వారికి సంబంధిత వైద్య నిపుణులు చేత వైద్య సలహాలిప్పించినట్లు తెలిపారు. శ్రీ భవాని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ సారథ్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరం లో ప్రతి ఒక్కరికి 2000 రూపాయల విలువైన ఉచిత రక్త పరీక్షలు, ఎక్స్ రే తదితర పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. యూరాలజీ, పల్మనాలజీ, డయాబెటాలజీకి సంబంధించిన ఫుల్ టైం వైద్య సేవలను కూడా ప్రారంభించినట్లు వివరించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఉచిత ఓపిని డయాబెటిక్ పేషెంట్లకు అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ అభిషేక్, చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ ఎన్ పి. దిలీప్ కుమార్, డాక్టర్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త ద్వారా సంపద సృష్టి

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎందుకు పనికిరాదనుకునే చెత్త ద్వారా సంపద సృష్టించవచ్చని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసిన మిశ్రమం ద్వారా వర్మి కంపోస్టు తయారుచేసి రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరుతుందని డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించే విషయాలపై ప్రజలకు అవగాహన నిమిత్తం డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్ కంచికచర్ల గ్రామంలో శనివారం విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. సందర్భంగా డిఎల్ పిఒ రాఘవన్ మాట్లాడుతూ తడి చెత్త ద్వారా వర్మి కంపోస్ట్ ఎరువు తయారీ ప్రారంభించాలని, తద్వారా సంపద సృష్టించవచ్చన్నారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్య సిబ్బంది ద్వారా తడిపొడి చెత్త సేకరించే కార్యక్రమం విస్తృతంగా చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని 16 గ్రామాల్లో తడి చెత్త పొడి చెత్తపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇఒ పిఆర్‌డి శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటిపై దృష్టి సారించాలి

మున్సిపల్ కమిషనర్లతో రాజమండ్రి ఆర్‌జెడి సమీక్ష

ప్రజాశక్తి - నందిగామ : రానున్న వేసవి కాలంలో ఎన్టీఆర్ జిల్లా లోని మున్సిపాలిటీ పరిదిలో తాగునీటి ఎద్దడి నివారణ పై దృష్టి సారించాలని రాజమండ్రి ఆర్‌జెడి నరసింహారావు మున్సిపల్ కమిషనర్ లకు హుకుం జారీ చేశారు. నందిగామ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ భవనంలో శనివారం జిల్లా మున్సిపల్ కమీషనర్‌లతో రాజమండ్రి ప్రాంతీయ సంచాలకులు నాగ నరసిహారావు శనివారం రివ్వు సమావేశం నిర్వహించారు. ప్రాంతీయ సంచాలకులు పలు సమస్యలపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. జిల్లాలో నీటి సమస్యలు రాకుండా చూడాలని కోరారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా తడి చెత్త పొడి చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించటంలో మున్సిపల్ కమిషనర్లు చురుకుగా వ్యవహరించాలని కోరారు. డ్రెయినేజీ పూడికలు తీయించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. నందిగామ మున్సిపల్ కమిషనర్ ఇవి రమణబాబు పలు సమస్యలను ప్రాంతీయ సంచాలకుల దృష్టికి తీసుకెళ్లారు. నందిగామలో మురుగు నీరు శుద్ధి చేసే ప్లాంట్ ఏర్పాటు చేస్తే చాలా బాగుంటుందని మున్సిపల్ కమిషనర్ ప్రాంతీయ సంచాలకులకు తెలిపారు. ప్రాంతీయ సంచాలకులు నాగ నరసింహారావు మాట్లాడుతూ నందిగామ మున్సిపల్ కమిషనర్ పనితీరు బాగుందని, మున్సిపల్ టాక్స్ కలెక్షన్‌లో ఇంకా మెరుగుగా ఉండాలని అన్నారు. నందిగామ, జగ్గయ్యపేట, కొండపల్లి, తిరువూరు మున్సిపల్ కమిషనర్ లు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రాజమండ్రి ఆర్‌జెడి నరసింహారావును నందిగామ మున్సిపల్ కమిషనర్ రమణబాబు సత్కరించారు.

పుస్తకంతో ఎంతో విజ్ఞానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ఏ వయసు వారికైనా పుస్తక పఠనం ద్వారా లభించే జ్ఞానం జీవితాంతం వెంటనుండి వారి భావి జీవితం తేజోవంతం చేస్తుందని, చక్కని ఆలోచనలకు ఆకృతి నిస్తుందని, విశ్రాంత ఐఎఎస్ అధికారి, కృష్ణా జిల్లా పూర్వ కలెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం, సర్వోత్తమ గ్రంథాలయాల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సర్వోత్తమ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఉచిత పుస్తక పంపిణీ తొలిరోజు కార్యక్రమాన్ని శనివారం ఉదయం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి ఆలోచనలు పరిమితమని, పుస్తక పఠనం ద్వారా ప్రపంచంలోని మేధావుల, రచయితల ఆలోచనలు, భావనలు పుస్తకాలలో ప్రతిబింబించి మనలను చైతన్య పరుస్తాయన్నారు. చిన్ననాడు తనకు ప్రారంభమైన ఈ అలవాటు నేటికీ కొనసాగుతూ ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంటున్నానని అన్నారు. ప్రతిరోజూ కొన్నిగంటలైనా గ్రంథ పఠనంపై దృష్టి సారించాలని, ముఖ్యంగా విద్యార్థులకు, బాల బాలికలకు ఈ అలవాటు వారి మేధోవికాసానికి ఎంతో మేలు చేస్తుందని, ఇంతటి బృహత్కార్యాన్ని దశాబ్దకాలంగా దీక్షగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమ నిర్వాహకులను ఆయన అభినందించారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావి శారద కార్యక్రమాన్ని నిర్వహిస్తూ, గత 8 సంవత్సరాలుగా ఇంతవరకు రెండున్నర లక్షల పుస్తకాలు పంపిణీ చేశామని, దీని ద్వారా పునర్ముద్రణకు నోచుకోని అపురూప పుస్తకాలతో పాటు విద్యార్థులకు ఉపయోగపడు



పాఠ్యగ్రంథాలు, వివిధ విద్యాసంస్థల స్టడీ మెటీరియల్స్ ఎందరికో ఉపయోగపడటం తమకు ఎంతో తృప్తి నిస్తోందన్నారు. నెమ్మదిగా ప్రారంభమైన ఈ కార్యక్రమం మధ్యాహ్నానికి స్కూలు, కళాశాలల విద్యార్థులతో పాటు నగర సమీప ప్రాంతాల వారు రావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. అనకాపల్లి, గోదావరి జిల్లాలలోని విద్యాసంస్థలు, గ్రంథాలయాల ప్రతినిధులు కూడా వచ్చి అధిక మొత్తంలో పుస్తకాలు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమం ఈ రోజూ, రేపు కూడా జరుగుతుంది కాబట్టి నగర, జిల్లా పౌరులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకో వలసినదిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, రామమోహన్ గ్రంథాలయం కార్యదర్శి వి.కేశవరావు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ డి.ప్రసాద్, కె.వి.పి.బసవేశ్వరరావు, అనేకమంది రచయితలు, అధ్యాపకులు, వివిధ విద్యాసంస్థల గ్రంథపాలకులున్నారు.

శారదా జూనియర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : విద్యార్థులు పట్టుదల, ఆత్మవిశ్వాసంతో కృషి చేస్తే ఏ రంగంలో ఆయినా అద్భుత విజయాలు సాధించవచ్చని ప్రముఖ కొరియోగ్రాఫర్, నంది అవార్డ్ గ్రహీత శేఖర్ మాస్టర్ అన్నారు. గాంధీనగర్‌లోని శారద జూనియర్ కళాశాల గోల్డెన్ జూబిలీ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథి, కళాశాల పూర్వ విద్యార్థి శేఖర్ మాస్టర్ తన కళాశాల మధుర స్మృతులను విద్యార్థులతో పంచుకున్నారు. విజయవాడ నగరంలో శారద కళాశాల అంటే ఎంతో ప్రతిష్ఠ ఉందని అన్నారు. ఆనాడు శారద కళాశాలలో సీటు సాధించి ఇంటర్ విద్యా పూర్తి చేసినట్లు తెలిపారు. తాను నేడు ఈ స్థితిలో ఉన్నానంటే శారద కళాశాల లో విద్యాచదవడంతో పాటు, ఇక్కడి అధ్యాపకులు పునాది కారణమని అన్నారు. నేను చదువుకున్న కళాశాలకు ముఖ్య అతిథిగా రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నేడు 50 సమత్సరం పూర్తి చేసుకోవడం అభినందనీయమని అన్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి కుందా రామ నారాయణ మాట్లాడుతూ నేడు డిగ్రీ కోర్సు పూర్తయ్యేలా ఉద్యోగ అవకాశం ప్రతి విద్యార్థి సాధించేలా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. ఈ



శేఖర్ మాస్టర్‌ను సన్మానిస్తున్న యాజమాన్యం

విద్యా సమత్సరం నుండి నగరంలో ఏ కళాశాలలో లేని విధంగా చార్టర్ అకౌంటెన్సీ సిఎ కోర్సులో ఫౌండేషన్ శిక్షణ అందిస్తున్నామని అన్నారు. వచ్చే విద్యాసమత్సరం నుండి కమ్యూనికేషన్ స్కిల్స్ ల్యాబ్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఈ విద్యా సంవత్సరంలో మంచి ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా డిస్ట్రిక్ట్ వొకేషనల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సి.సత్యనారాయణ రెడ్డి.,శారద జూనియర్ కళాశాల కరెస్పాన్ డెంట్ ఎస్.ఎస్.వరప్రసాద్, శారద ఎడ్యుకేషనల్ సొసైటీ సభ్యులు పేర్ల శ్యామ్, కనకదుర్గ దేవాలయం ఆచార్యులు విష్ణు భట్ల శివ ప్రసాద శర్మ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.శ్రీధర్ పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో పారిశుధ్యం నిర్వహించాలి

ప్రజాశక్తి - విజయవాడ : పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో ఉండాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శానిటరీ సెక్రెటరీతో అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ నగర ప్రజలకు పారిశుధ్యంలో మెరుగైన సేవలందించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. వ్యర్థాలు సేకరించడమే కాకుండా ఇంటి వద్దనే వ్యర్థాల నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని సేకరించిన వ్యర్థాలను కూడా ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

చెత్తను హరిత రాయబారులకు అందించాలి

ప్రజాశక్తి - గంపలగూడెం: గహాల్లో పేరుకుపోయిన తడి,పొడి చెత్తను హరిత రాయబారు (క్లాప్ మిత్రాలు)లకు మాత్రమే అందజేయాలని వినగడప గ్రామపంచాయతీ కార్యదర్శి దనేంద్ర చారి ప్రజలను కోరారు. శనివారం గ్రామంలో పర్యటించి, తడి, పొడి, చెత్త ను తరలించే విషయమై అవగాహన కల్పించారు. మీ ఇంటి ముందుకు వస్తున్న చెత్త వాహనంలో మాత్రమే వేయాలని, చెత్త బండి వెంట క్లాత్ మిత్రాలు ఉంటారని తెలిపారు. ఈ మంచి సౌకర్యాన్ని ప్రజల వినియోగించి, పంచాయతీ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ ఇలా చేయడం వల్ల చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించి,ఎరువులు తయారీ చేయడం జరుగుతుందన్నారు. తద్వారా ఆ ఎరువులు పంట పొలాలకు వినియోగిస్తే, ఆరోగ్యకరమైన ఆహారాన్ని ప్రజలకు అందించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఎం పద్మావతి, కె.వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ నిధుల మంజూరుకు సహకరించాలి

ప్రజాశక్తి - నందిగామ : మున్సిపల్ శాఖ రాజమండ్రి ప్రాంతీయ ఉపసంచాలకులు సిహెచ్.నాగ నరసింహారావును నందిగామ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. నందిగామ విచ్చేసిన మున్సిపల్ శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు నరసింహారావును మండవ కృష్ణ కుమారి బాబూ జగ్జీవన్‌రావు కమ్యూనిటీ హాల్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ మేరకు నందిగామ మున్సిపాలిటీలో పలు అభివద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఏపీ విప్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య సూచనలతో త్వరలో పూర్తి సమగ్ర నివేదికతో నందిగామ మున్సిపాలిటీలో చేయవలసిన అభివద్ధి కార్యక్రమాలపై నివేదిక తయారు చేసుకొని చేయవలసిన పనులకు నిధుల మంజూరుకు సహకరించాలని నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణ బాబుతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

టిబిపై అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల కొండపల్లిలో మార్చి 24 ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని ఎస్ వుయ్ కెన్ ఎండ్ టిబి కమిట్, ఇన్‌వెస్ట్ అండ్ డెలివర్ (అవును మేము టిబిని అంతం చేయగలం) అనే నినాదంతో 100 రోజుల టిబి వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు టిబి లక్షణాలు, చికిత్స, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కె.రామ్ మోహన్‌రావు, టిబి యూనిట్ ఇబ్రహీం పట్నం టిబి సూపర్ వైజర్ పి.రాజేశ్వరరావు, ఎఎన్ఎమ్ విద్యాలత పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

ప్రజాశక్తి - వత్సవాయి : అంగన్వాడీ సెంటర్లో చిన్నారులకు పోషకాహారంతో పాటు మెరుగైన విద్యావిధానం అమలు చేయాలని రిసోర్స్ పర్సన్ నెల్లూరి రామకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన వత్సవాయిలో జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్త్రీ శిశుసంక్షేమ అభివృద్ధి అధికారి సిడిపిఒ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలకు ప్రీ స్కూల్ విద్యా పోషణ పౌష్టికాహార పంపిణీపై శిక్షణ ఇచ్చారు. మాటాడారు. హై స్కూల్ ప్రధానోపాధ్యాయుల అశోక్‌కుమార్ కోచ్ కోఆర్డినేటర్ నాగరాజు నాయక్, సిఆర్‌పిలు రాంప్రసాద్, శీను, వై రవి బాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్ బి బి. జానీ పాల్గొన్నారు.

గెలాక్సీ ఎంపవర్‌ని ప్రారంభించిన సామ్‌సంగ్


ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆతి పెద్ద వినియోగదారుల ఎలెక్ట్రానిక్ బ్రాండ్ శామ్‌సంగ్ గెలాక్సీ ఎంపవర్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధి కె.ముకేష్ తెలిపారు. నగరంలోని సంస్థ షోరూంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. విద్యారంగంలో ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యులూ, నిర్వాహకులను శక్తివంతం చేయడం ద్వారా ప్రత్యేకమైన కార్యక్రమం రూపొందించారని అన్నారు. శామ్సంగ్ అధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో తమ సంస్థ పనిచేస్తుందని అన్నారు.

చిల్లకల్లు పోలీసుల హెచ్చరిక

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తాళం వేసి ఉన్న ఇళ్లనే టార్గెట్ చేస్తూ దొంగతనాలు చేస్తున్నారని కాబట్టి ప్రజల అప్రమత్తంగా ఉండాలని చిలకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్ తెలిపారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటంలో ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీలైనంతవరకూ నిఘా నేత్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. విలువైన వస్తువులను, నగదును జాగ్రత్తగా ఉంచుకోవాలని వీలైనంతవరకు బ్యాంకుల్లో లాకర్‌లో భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎవరైనా అనుమానితులు మీ ప్రాంతాలలో తిరిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

నాణ్యమైన విద్యతో భవిష్యత్

ప్రజాశక్తి - గంపలగూడెం: గ్రామీణ ప్రాంతమైనప్పటికీ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యనందించాలని గంపలగూడెం విద్యాశాఖ అధికారులు శ్యాంసుందర్, పివిడిఎల్ నరసింహారావులు కోరారు. శనివారం స్థానిక కృష్ణవేణి పాఠశాల ప్రథమ వార్షికోత్సవం జరిగింది. విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ, నాణ్యమైన విద్యుత్ తోనే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని వివరించారు. పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్రసన్న లత, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





పరీక్షలంటే...

భయం పోగొట్టుకోవాలి

- సమిష్టి కృషితో ఉత్తమ ఫలితాలు తథ్యం
- పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుల సూచనలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

పదో తరగతి పబ్లిక్ పరీక్షలంటే సహజంగా చాలామంది పిల్లల్లో భయం ఉంటుంది. అమ్మో పాసవుతామో లేదో. అన్న భయం విద్యార్థులకు తప్పటం లేదు. కాని విద్యార్థుల్లో ఏ మాత్రం భయం లేకుండా ఉండేందుకు విద్యార్థులకు ఉపాధ్యాయులు ఇచ్చే మార్గదర్శకాలు ఉన్నాయి. వచ్చే నెల 17వ తేదీ నుంచి 31 వరకు టెన్త్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. గుడ్లవల్లేరు మండలంలో 435 మంది టెన్త్ విద్యార్థులు వార్షిక పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. ఉన్నత పాఠశాలల్లో టెన్త్ పిల్లలకు డీ-గ్రేడ్ వచ్చిందంటే చాలు తామున్నామంటూ వారిలో ఉత్తీర్ణత పెంచేందుకు ఉపాధ్యాయులు ముందంజలో ఉంటున్నారు. కంటికి రెప్పలా కాపాడుకుంటూ పరీక్షల్లో పాసయ్యేంత వరకూ వదిలిపెట్టకుండా పాఠాల్ని సునాయాసంగా అర్థమయ్యే

పక్కాగా స్టడీ అవర్స్

జగన్మోహనరావు, గుడ్లవల్లేరు ఎంఈఓ - 1

గుడ్లవల్లేరు మండలంలో వంద శాతం ఉత్తీర్ణతకు ఉపా ధ్యాయులంతా సమిష్టిగా కృషి చేస్తున్నారు. ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.45 నుంచి 5.45గంటల వరకు పక్కాగా స్టడీ అవర్స్ జరుపుతున్నాం. పబ్లిక్ ఎగ్జామ్స్ కోసం ముందు నుంచే క్వార్టర్లీ, ఆఫర్లీ పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు, జవాబులపై ముఖ్యమైన వాటిని విద్యార్థులకు తెలియజేశాం. ముందు నుంచే మా టెన్త్ పిల్లలు ఏ రోజూ పాఠశాలకు గైర్హాజరు కాకుండా చూసుకుంటున్నాం.

క్రమశిక్షణతో చదువుకోవాలి

నారాయణం శ్రీనివాసమూర్తి, ఏఏఎన్ఎమ్ అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్(గుడ్లవల్లేరు)



సినిమా, కేబుల్ టీవీ, క్రికెట్, సెల్ఫోన్, చాటింగ్‌కు దూరంగా ఉంటే పిల్లలకు 70 శాతం సమయం కలిసొస్తుందని శిక్షణ ఇస్తున్నాం. తెల్లవారుజామున 4 గంటల నుంచి 9 లోపు గణితం, సైన్సు, సోషల్ ఇంగ్లీషు సబ్జెక్టులు చదువుకోవాలి. నిద్ర, నిత్యకత్యాలకు మినహాయించి ఉన్న తక్కువ సమయంలో క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలి.చదువుకునేందుకు అత్యంత ప్రశాంతమైన స్థలాన్ని ఎంచుకోవాలి. పరీక్షలకు అవసరమైన పుస్తకాలను చేతికి అందుబాటులో ఉంచుకోవటం ముఖ్యం.

ఆలోచనలు పాజిటివ్‌గా ఉండాలి

- శింగంశెట్టి ఆదినారాయణ, శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత (గుడ్లవ ల్లేరు)



పరీక్షల సమయంలో నెగిటివ్ ఆలోచనల్ని తగ్గించుకుంటే మంచిది. నాకు గుర్తుంటుందా? ఇది చాలా కష్టమైన సబ్జెక్టు అనే ఆలోచనలు వదిలేయాలి. ఆ అభిప్రాయాల నుంచి బయటకు రావాలి. పరీక్ష పేపర్ ఇచ్చినంతనే జవాబులు రాయటం ఆరంభించకూడదు. తొలిగా పేపరు క్షుణ్ణంగా చదవాలి. బాగా వచ్చిన ప్రశ్నలకే జవాబులు రాయాలి. అపుడు ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. దానితో మిగిలిన ప్రశ్నలకు వాటంతట అవే గుర్తుకు వచ్చి, పరీక్షలు విజయవంతంగా రాయగలుగుతారు. రాసిన ప్రతి జవాబును ఒక నిమిషం పాటు సరిచూసుకోవాలి.

ఆక్రమణలన్నీ తొలగిస్తాం

- మచిలీపట్నం కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తూ, ప్రమాదాలకు నిలయంగా మారిన ఆక్రమ ణలన్నీ రెండు వారాల్లో తొలగి స్తామని మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమి షనర్ బాపిరాజు స్పష్టం చేశారు. నగరంలో అక్రమ ఆక్రమణ తొలగింపు కార్యక్రమం శనివారం రెండో రోజు కొనసాగింది.ెండో రోజు లక్ష్మీ టాకీస్ సెంటర్ నుండి డిమార్ట్‌కి వెళ్లే ప్రధాన రహదారికిరువైపులా ఉన్న ఆక్రమణలన్నీ తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడైతే అక్రమ కట్టడాలు నిర్మించారో వాటితో పాటు ప్రధాన రహదారి ప్రక్కన ట్రాపిక్ కు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాల కారణమవుతున్న ఆక్రమణలన్నీ తొలగిం చడానికి మూడు వారాలపాటు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకున్నామని అన్నారు. కాబట్టి ఎక్కడా ఏ విధమైన ఆక్రమణలు లేకుండా మొత్తం తొలగిస్తామని స్పష్టం చేశారు. బందర్ డిఎస్పి, పోలీసుల సహకారంతో ఆక్రమణ తొలగింపు చేపట్టామన్నారు.

పరిశోధనల్లో కెయుకు సహకారం

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : పరిశోధనా అంశాల్లో అధ్యాపకులకు, విద్యార్థులకు సహకారం అందిస్తామని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ క్వీన్స్ ల్యాండ్ ప్రొఫెసర్ ప్రసాద్ యార్లగడ్డ హామీ ఇచ్చారు. కృష్ణా విశ్వవిద్యాలయం రసాయన విభాగం, ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్స్ కాంగ్రెస్ సంయుక్త ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ బయోమెమిటిక్ నానోస్ట్రక్చర్డ్ మెటీరియల్స్ అనే అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సెమినార్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. కంబేటింగ్ యాంటిమిక్రోబియల్ రెసిస్టెన్స్‌ను ఎదుర్కోవడం తో పాటు బయోమెడికల్ అప్లికేషన్ లను మెరుగుపరచడం పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, విభాగ అధిపతి డా. సుజాత, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల సంరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : బాల బాలికల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక, పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ వారి ఆదేశాల మేరకు జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ మరియు రక్షణ) యక్ట్ పై జిల్లా న్యాయ న్యాయ సేవధికారి సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా న్యాయ కోర్టు ప్రాంగణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక మాట్లాడుతూ బాలల సంరక్షణ, రక్షణకు ప్రభుత్వాలు ఎన్నో హక్కులు కల్పించాయని కాబట్టి వారి హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి కె.వి.రామ కష్ణయ్య,బాలల హక్కుల న్యాయవాద ఫౌండేషన్ క్రాఫ్ విజయవాడ ప్రోగ్రాం డైరెక్టర్, డా.పి.ఫ్రాన్సిస్ తంబి ఇతర న్యాయ మూర్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

విశిష్ట గుర్తింపు నమోదు సంఖ్య తప్పనిసరి

ప్రజాశక్తి-కోడూరు : రైతులు విశిష్ట సంఖ్య ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి యం. శ్రీధర్ తెలిపారు. శనివారం కోడూరు మండలంలో రైతులకు అవగాహన కలిగేలా మైక్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే పథకాలు, సబ్సిడీలు, పంట నష్టం, రాయితీ వస్తువులు ఇలాంటి వాటి అన్నిటికి రైతు విశిష్ట సంఖ్య నమోదు ఉపయోగప డుతుందన్నారు. కావున సొంత పొలం ఉన్న ప్రతి ఒక్క రైతు సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు ఆధార్ కార్డు జిరాక్స్ ,ఆధార్‌కు లింకు అయిన ఫోన్,పొలం పాస్ పుస్తకం జిరాక్స్ తీసుకు వెళ్లి రైతు సంఖ్య తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని కోరారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి నారాయణరావు నగర్ లోని బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 2025 - 2026 సంవత్సరంలో ఆరవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అరుణ కుమారి శనివారం తెలిపారు. మార్చి ఆరవ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చు అని తెలిపారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంత విద్యార్థినిలు ఈ అవకాశం చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ ఆరో తేదీ ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

నేడు మాజీ సర్పంచ్, అభ్యుదయవాది

ఉప్పులేటి ప్రసాదరావు శత జయంతి



హనుమాన్‌జంక్షన్ : కృష్ణాజిల్లా బాపుల పాడు మండలం బండారుగూడెం గ్రామ మాజీ సర్పంచ్, కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేసిన ఉప్పులేటి ప్రసాదరావు శత జయంతి సభ ఆదివారం ఆయన స్వగ్రామంలో జరుగుతుంది. కమ్యూనిస్టు భావజాలంతో పెరిగిన ఆయన పేదలు, వ్యవసాయ కార్మికులు, ఉపాధ్యాయ ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. 1925 ఫిబ్రవరి 23న మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన ప్రసాదరావు చిన్నప్పటి నుంచి అభ్యుదయ భావాలతో జీవనం సాగించారు. విద్యాభ్యాసం పూర్తయిన తర్వాత ఉపాధ్యా యుడిగా జీవితాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నప్పుడు కమ్యూనిస్టులతో సంబంధాలు ఏర్పాడ్డాయి. ఈ నేపథంయలో ఆయన ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా పనిచేశారు. స్వాతంత్ర్యోద్యమ ప్రభావంతో ఉపాధ్యాయ వత్తిని వదిలిపెట్టారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని పలుసార్లు రహస్య, దక్షిణభారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్యతో కలిసి జైలు జీవితం గడిపారు. కాన్సంట్రేషన్ క్యాంప్‌లో తీవ్ర హింసకు గురయ్యారు. దీంతో కోనాడ సూర్యప్రకాశరావును ప్రసాదరావు భార్య పుష్పరాగం కలిసి పరిస్థితిని వివరిం చారు. ఆయన భారత రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్‌కు పరిస్థితిని వివరించారు. ఈనేపథ్యంలో ఉన్నతాధికారులు, కలెక్టర్‌తో అంబేద్కర్ మాట్లాడి 24 గంటల్లో ప్రసాదరావును ప్రవేశపెట్టాలని ఆదేశించారు. వంటినిండా తీవ్ర గాయాలతో ఉన్న ప్రసాదరావును అధికారులు ఆయనను స్వగృహం వద్దకు తీసుకొచ్చి పడేసివెళ్లిపోయారు. కమ్యూ నిస్టు పార్టీ నాయకునిగా నిరాడంబరంగా జీవిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కషి చేశారు. ఆయన బండారుగూడెం గ్రామ సర్పంచిగా ఆ గ్రామాన్ని అభివద్ధి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకునిగా కూలి, భూ పోరాటాలు నిర్వహించారు. కమ్యూనిస్టు పార్టీలో ఉంటూనే అంబేద్కర్ ఆశయ సాధనకు కషి చేశారు. బహుజనులకు అధికారం దక్కాలని ఆకాంక్షించారు. కమ్యూనిస్టు చీలిక అనంతరం కొద్దికాలం సిపిఎంలో ఉన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేశారు. 1978లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి సుందరయ్యపై ఓటమి చెందారు. మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు, మాజీ ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, నాదెండ్ల భాస్కరరావు, మాజీ మంత్రి కోనేరు రంగారావుతో కలిసి పనిచేశారు. ప్రసాదరావుకు భార్య పుష్పరాగం అన్ని విధాల సహాయ సహకారాలను అందించారు. భర్త ప్రజా ఉద్యమాల్లో తీరికలేకుండా ఉంటే తమకు ఉన్న ఎనిమిది మంది సంతానాన్ని ఉన్నత విద్యావంతులుగా తీర్చదిద్దేందుకు శ్రమించారు. కుమారులు, కుమార్తెలు ఉన్నతాధికారులుగా పనిచేసినవారే. జిఎస్‌టి, ఆదాయ పన్ను, విద్య, వైద్య రంగాల్లో ఉన్నతాధికారులుగా, ప్రొఫెసర్లు, డాక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులుగా... ఇలా పలు ఉన్నత ఉద్యోగాల్లో పనిచేశారు. ఆయన కోడలు ఉప్పులేటి కల్పన పామర్రు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014లో ఎంఎల్ఏగా గెలుపొందారు. కుటుంబ సభ్యులంతా తల్లిదండ్రుల బాటలో పయనిస్తూ సమాజానికి తమ వంతు సేవలందిస్తున్నారు.

పత్తిసాగు నాణ్యతపై రైతులతో ముఖాముఖి

ప్రజాశక్తి - చందర్లపాడు : డాక్టర్. కె.ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం,గరికపాడు ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ అచ్యుత రాజు ఆధ్వర్యంలో శనివారం చందర్లపాడు, చందర్లపాడు మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యనిర్వాహణ భవనంలో రైతు ఉత్పత్తిదారులతో అధిక సాంద్రత పత్తిసాగు, పత్తి నాణ్యతపై రైతులు శాస్త్రవేత్తలు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.అచ్యుత రాజు అధిక సాంద్రత గురించి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి పత్తి సాగు ద్వారా మొక్కల సంఖ్య 20వేల వరకు ఉంటుందన్నారు ఒకేసారి పత్తి పత్తితీతతో నాణ్యత బాగుంటుందన్నారు. మొత్తం 12 నుంచి 13 క్వింటాలు దిగుబడి సాధించవచ్చును అన్నారు. అధిక సాంద్రత లో డిసెంబర్ తర్వాత పత్తి పంట అనంతరం మొక్కజొన్న ఆపరాలు సాగు చేసుకోవచ్చని తెలిపారు. సస్యరక్షణ విభాగపు, శాస్త్రవేత్త డా. ఎన్. రాజశేఖర్ పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్య పద్ధతులు మరియు వివిధ పంటల్లోని లింగాకర్షణ బుట్టల ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు డా.పిఎన్. శివప్రసాద్, సేద్య విభాగము మొక్కజొన్నలో మరియు వరిలో కలుపు యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చందర్లపాడు మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రెసిడెంట్ సీతంశెట్టి రామారావు,సెక్రెటరీ పరిటాల. శ్రీనివాసరావు, గుడిపూడి వెంకటేశ్వరరావు (ట్రెజరీ) పితానియ్య , బోర్డు మెంబర్ జె నాగరాజు ఏ.పీ.ఎం పి. నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా విజ్ఞాన్ హై స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని విజ్ఞాన్ నగర్‌లో గల విజ్ఞాన్ హైస్కూల్‌లో శనివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విజ్ఞాన్ వైభవ్ ప్రోగ్రాం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో జరిగింది. సంవత్సరం మొత్తం అకడమిక్ సిలబస్ తో వత్తిడితో ఉన్న విద్యార్ధులకు మానసిక ఉల్లాసం కలిగించే ఉద్దేశంతో విజ్ఞాన్ వైభవ్ ప్రోగ్రాంను రూపొందించినట్లు స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి పేర్కొన్నారు. 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు, 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. తల్లిదండ్రుల కోరికలకు, ఆశలకు అనుగుణంగా విద్యార్థుల భవితకు అవసరమగు చదువుతో పాటు ఎన్సిసి, ఐఐటిలలో శిక్షణ వంటి ఎన్నో హంగులను తమ విజ్ఞాన్ విద్యాసంస్థ కలిగి ఉందని, పట్టణంలో వివిధ శాఖలు వారు నిర్వహించిన పలు పలు రకాల పోటీలలో తమ విద్యార్థులు బహుమతులు గెలిచి గుర్తింపు కలిగిన ప్రతిభను కనపరుస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్‌పి హైస్కూల్లో ఫేర్‌వెల్ డే

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ ప్లస్ కొండపల్లిలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ విద్యార్థినులకు వీడ్కోలు సందర్భంగా ఫేర్వెల్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఎం.లక్ష్మీ సుహాసిని అధ్యక్షతన జరిగింది. ఈ వేడుకలలో ఎస్‌ఎంసి చైర్ పర్సన్ బాజీబీ, పీజీటీలు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బాలికల చదువు అవనికే వెలుగు అన్న నానుడిని నిజం చేస్తూ భవిష్యత్తులో పై చదువులు చదవాలని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వస్త్ర వ్యాపారి కె.వెంకటరమణ పాల్గొని గత విద్యా సంవత్సరంలో ఇంటర్‌లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని ఎన్.శ్రావణి, ఎన్ కళ్యాణి లకు ఒక్కొక్కరికి రూ 1,116 నగదు బహుమతి ప్రోత్సాహకంగా అందించారు. విద్యార్థినుల నృత్యం, వివిధ కళారూపాలు మరియు రూపకాలు అలరించాయి. సీనియర్ ఇంటర్ విద్యార్థినులకు జూనియర్స్ వీడ్కోలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులతో పాటు కళాశాల అధ్యాపకులను ఘనంగా సత్కరించారు.

స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రంలో భాగంగా శనివారం ఇంటింటీ నుండి చెత్త సేకరిస్తూ, పొడి చెత్త, తడి చెత్త గురించి హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి షేక్ నాగుల్ మరియు సచివాలయం సిబ్బంధి పాల్గొన్నారు.

లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ :

ఈనెల 27న జరిగే కృష్ణా- గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కె.ఎస్ లక్ష్మణరావుకు మద్దతుగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) మద్దతు ప్రకటించి, న్యాయవాదుల్లో శనివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నిదేశించి ఆలిండియా లాయర్ యూనియన్ (ఐలు) ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మేధావులు, విద్యావంతులు, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్స్, ఆయా తరగతుల ప్రజల సమస్యలపై రాజీలేకుండా పోరాడే వారిని గెలిపించుకొని శాసనమండలికి పంపించాలని కోరారు. ఈ ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా ప్రజా సంఘాలు, టీచర్స్, మేధావులు, లాయర్స్, విద్యావంతులు లక్ష్మణరావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఐలు రాష్ట్ర కార్యదర్శి ఎం.మాధవరావు, ఐలు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి సంపర శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రాడ్యుయేట్స్‌లోని యువతీ యువకులు కెఎస్‌ను గెలిపించాలన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ కృష్ణాజిల్లా గౌరవ అధ్యక్షులు ఏ సుధాకర్ ,అధ్యక్షులు కోటేశ్వరావు , రాష్ట్ర కోశాధికారి ఎస్.రమేష్, నగర అధ్యక్ష, కార్యదర్శులు రాజరత్నం, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. 22వ డివిజన్లలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ఓటర్లను కలిశారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో కెఎస్ లక్ష్మణ్ రావును గెలిపించాలని కోరారు. సిఐటియు తూర్పు సిటీ ఉపాధ్యక్షులు బత్తుల చిన్నారావు పౌర సంక్షేమ సంఘం నాయకులు కాయల లక్ష్మణరావు తూబాటి తాండవకృష్ణ, వాజ శ్రీనివాసరావు, విజ్జి అప్పారావు, పోరిపురెడ్డి కొండ మధ్యతరగతి నగర నాయకులు కొమ్మూరి ఆనంద్ ఎస్‌కె రిజ్వా కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. **నందిగామ :** కెఎస్.లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు శనివారం ఉదయం నందిగామలో ఉధృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు కట్టారపు గోపాల్ గోపి నాయకులు దామోదర్ రవికుమార్ పలువురు పాల్గొన్నారు. **వత్సవాయి :** కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని ప్రజాసంఘాల నాయకులు చిగురుపాటి బాబూరావు, డివి.కృష్ణ కోరారు. మండల కేంద్రమైన వత్సవాయిలో ప్రజాసంఘాల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధత గల కె.ఎస్. లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, చిరుమామిళ్ల హనుమంతరావు, తమ్మినేని రమేష్, కంచర్ల కొండయ్య, బి రాము, సుందరయ్య, కోరపాటి వెంకటి, బోతపల్లి బిక్షం, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో ఐద్వా నాయకులు ఎస్ నాగమణి స్వగృహంలో ప్రజాసంఘాల నాయకులు, ప్రజా సంఘాల బాధ్యులతో ప్రజా సంఘాల నాయకులు సిహెచ్ బాబురావు, డివి.కృష్ణా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయితీ నిబద్ధత గల కె.ఎస్.లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. ప్రజా సంఘాల నాయకులు ఎస్ నాగమణి, కోటా కృష్ణ, కోటా రవికుమార్, దంతాల వెంకటేశ్వర్లు, దంతాల నరేంద్ర, షేక్ గౌస్ మియా, ఎస్ ప్రణయ్ తేజ, బాలు, రాంప్రసాద్ పాల్గొన్నారు. **గంపలగూడెం:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె. ఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు మీసాల గోపాలకృష్ణ తెలిపారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్యాంపెయిన్ నిర్వహించారు. ఓటర్లకు ఓటు ఎలా వేయాలో వివరించి, లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. **కంచికచర్ల :** కంచికచర్లలో ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కల్యాణ్‌తో ప్రజా సంఘాల నాయకులు స్థానిక మోడల్ కాలనీ, ఇందిరా కాలనీ, వసంత కాలనీలలో ఉద్యోగుల్ని, గ్రాడ్యుయేట్స్‌ని, నిరుద్యోగుల్ని, ఉపాధ్యాయులని కలిసి లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటేయాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. బ్యాలెట్ పేపర్‌లో 23 నెంబర్‌లో కెఎస్ లక్ష్మణరావు పేరు ఎదురుగా 1 వేయాలి అని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ జహిదా, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి.మాధవ్ ప్రజాసంఘాల నాయకులు రాజు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. **ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం కాజీమాన్యం ప్రాంతంలో కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం సిఐటియు మహేష్, విటివిఎస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు వేముల నాగరాజు తదితరులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం శక్తినగర్ ఎమ్మెల్సీ ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించారు. **మైలవరం :** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం పలు ప్రజా సంఘాల నాయకులు మైలవరంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని ఓటర్లను కలుస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


విజయవాడలో ఐలు ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం


జగ్గయ్యపేటలో సమావేశంలో మాట్లాడుతున్న బాబూరావు, డివి.కృష్ణా


విజయవాడలో ప్రచారం...


ఇబ్రహీంపట్నంలో...


గంపలగూడెంలో...


కంచికచర్లలో...

విద్యుత్ భారాలతో ప్రజల నడ్డి విరిచిన ప్రభుత్వం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబూరావు, జిల్లా కార్యదర్శి డివి కృష్ణ


స్థానికులతో మాట్లాడుతున్న బాబూరావు, డి.వి.కృష్ణా

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8 నెలల కాలంలో ఒక ప్రక్క విద్యుత్ ఛార్జీలు పెంచలేదంటూనే మరో పక్క ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో సుమారు రూ.15,486 కోట్లు ప్రజలపై భారాలు వేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు, జిల్లా సిపిఎం కార్యదర్శి డివి.కృష్ణ అన్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో పెరిగిన విద్యుత్ ఛార్జీలకు సంబంధించిన బిల్లులను వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క కరెంటు ఛార్జీలు పెంచలేదని చెబుతూనే మరో పక్క నాలుగు రకాల సర్దుబాటు ఛార్జీలను వినియోగదారుల నుండి విద్యుత్ బిల్లులలో 100 నుండి 200 శాతం వసూలు చేస్తుందన్నారు. ఒక చిల్లకల్లు సెక్షన్ పరిధిలోని 900 సర్వీస్ లను గత డిసెంబర్ లో తనిఖీలు నిర్వహించి వీటిలో 300 సర్వీసులకు అదనపు లోడు పేరుతో 10 లక్షల రూపాయలు పైగా వినియోగదారుల నుండి వసూలు చేసిందన్నారు. ఒక్క షేర్ మహ్మద్ పేట గ్రామంలో 85 సర్వీస్‌లకు రూ.2.5 లక్షలు వినియోగదారుల నుండి వసూలు చేసిందన్నారు. రానున్న ఏప్రిల్ నుండి టైం ఆఫ్ ద డే పేరుతో రాత్రి 6 గంటల నుండి 10 గంటల వరకు యూనిట్‌కు 50 పైసల నుండి రూపాయి వరకు ఆదనపు భారం వేసేందుకు ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ డ్యూటీ పేరుతో యూనిట్ కి 6 పైసలు వసూలు చేయటాన్ని హైకోర్టు కొట్టి వేసిందని కానీ ఈ ప్రభుత్వం చట్టం మార్చి చట్టబద్ధత కల్పించి ఒక యూనిట్‌కు రూపాయి వరకు విద్యుత్ వినియోగదారులపై భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదానితో 25 సంవత్సరాలు పాటు విద్యుత్ ఒప్పందం చేసుకుందని అయినప్పటికీ ఏ రాజకీయ పార్టీ కూడా దీనిని వ్యతిరేకించడం లేదని ఒక సిపిఎం మాత్రమే ఈ విద్యుత్ ఒప్పందాన్ని వ్యతిరేకిస్తుందని, టైం అప్ థ డే పద్ధతి వద్దని, ఆదాని ఒప్పందాన్ని రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం ఉద్యమిస్తుందని అన్నారు. ఈ ఉద్యమానికి ప్రజలందరూ ప్రజా ఉద్యమంగా భావించి తమతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలం పట్టణ కార్యదర్శి ఎస్.నాగమణి సిపిఎం సీనియర్ నాయకులు కోటా కృష్ణా దంతాల వెంకటేశ్వర్లు, వివి రాంప్రసాద్, కాకనబోయిన లింగా రావు, గౌస్ మియా పాల్గొన్నారు.

యాంటీ లార్వా ఆపరేషన్లు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజలు దోమకాటు వల్ల అనారోగ్య బారిన పడకుండా నిరంతరం యాంటి లార్వా ఆపరేషన్లు జరుగుతుండాలని, నిత్యం ఫాగింగ్, ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే జరుగుతుండాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, వెహికల్ డిపో ఇన్‌ఛార్జ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యేసు పాదం, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.సోమశేఖర్ రెడ్డి, బయాలజిస్ట్ సూర్యకుమార్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ బాబు శ్రీనివాస్, డాక్టర్ గోపి నాయక్, శానిటరీ సూపర్వైజర్లు ఇన్‌స్పెక్టర్లు, సెక్రటరీలు పాల్గొన్నారు.

శివరాత్రి ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలో ముక్తేశ్వరపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.నితిన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 నుండి మహాశివరాత్రి తిరునాళ్ళు సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమములో భాగంగా కృష్ణానదిలో పడవ నడుపుటకు లైసెన్స్ తప్పని సరని, ప్రయాణించే ప్రతి ప్రయాణికులను లైఫ్ జాకెట్లు తప్పని సరని, పడవ నందు ఎటువంటి వాహనాలు ఎక్కించరాదని పడవలు నడిపే వారికి తగు సూచనలు జారీచేసి ప్రయాణికులకు లైఫ్ జాకెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట తహశీల్దార్ టి.మనోహర్, పంచాయతీ కార్యదర్శి జి. శ్రీనివాస రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పేర్ని వ్యాఖ్యలకు టిడిపి ఖండన



బందరులో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : మంత్రిగా పని చేసిన పేర్ని నానికి ప్రజల్లో ఎలా మాట్లాడాలో కూడా తెలియదా? అంటూ పలువురు టిడిపి నగర నాయకులు ద్వజమెత్తారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కొల్లు రవీంద్రపై పేర్ని నాని చేసిన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పేర్ని నాని ముందు ఊసర వెల్లి కూడా చిన్నబోతుందని ఎద్దేవా చేశారు. 2009 ఎన్నికల నుండి. నేటి వరకు రోజుకో రంగు, పూటకో వేషం వేస్తున్నాడని విమర్శించారు. 2023లో రాజకీయాల నుండి తప్పుకుంటున్నట్లు, 2019 ఎన్నికల ముందు డబ్బుల్లేవు అంటూ డ్రామాలాడారని, బందరు పోర్టు పూర్తిచేయలేకపోతే కోనేరు సెంటర్లో ముక్కు నేలకు రాస్తానన్నాడని ఇలా ప్రతి ఎన్నికల ముందు డ్రామాలాడడం ప్రజల్ని మోసం చేయడం పేర్ని నాని కి అలవాటుగా మారిపోయిం దన్నారు. .కొల్లు రవీంద్రపై అవాకులు చవాకులు పేలే ముందు నోరు అదుపులో పెట్టుకోవాలని, 50 వేల ఓట్ల మెజార్టీతో ప్రజలు గెలిపించిన రవీంద్ర గురించి తేడాగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎం వి.బాబా ప్రసాద్, పార్టీ నగర,రూరల్ అధ్యక్షులు ఇలియాస్ పాషా, కుంచే నాని,టీడీపీ రైతు విభాగం అధ్యక్షుడు గోపు సత్యన్నారాయణ,పల్లపాటి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



అవనిగడ్డలో మాట్లాడుతున్న కనపర్తి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అవనిగడ్డ : రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను కించపరిచేలా వైసిపి నేత పేర్ని నాని మాట్లాడడం పట్ల టిడిపి నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు తీవ్రంగా మండిపడ్డారు. శనివారం పార్టీ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదల బియ్యాన్ని దిగమింగి అరెస్టు చేస్తారనే భయంతో సతీసమేతంగా పారిపోయిన పేర్ని నాని బలహీనవర్గాలకు చెందిన మంత్రి కొల్లు రవీంద్రను కించపరిచేలా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, మేడికొండ విజయ్ తదితరులు పాల్గొన్నారు

తిరునాళ్లలో ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి-ఉయ్యూరు : వీరమ్మ తిరునాళ్ళలో భక్తులకు వివిధ సంస్థలు, పలువురు వ్యక్తుల ఆధ్వర్యంలో శనివారం ప్రసాదం పంపిణీ చేశారు. శివకృష్ణ గ్యాస్ ఏజెన్సీ అధినేత అంగడా శివప్రసా దరావు తన తల్లితండ్రులు అంగడాల పిచ్చయ్య. కుసుమాంబ జ్ఞాపకార్థం వేలాది మంది భక్తులకు చక్కెరపొంగలి ప్రసాదం పంపిణీచేశారు. ఉయ్యూరు వాకర్స్ అసోసియే షన్ అధ్యక్షుడు సాంబశివరావు, కొలుసు శ్రీనివాస రావు, రాంబాబు, శివప్రసాద్ కుటుం బ సభ్యులు పాల్గొని సేవలందించారు. తిరునాళ్ల చివరి రోజున పెద్ద సంఖ్యలో భక్తులు తరవచ్చి అమ్మవారికి పసుపు కుంకుమ, చీర సారె సమర్పించారు. నవదంపతులు పసుపుబట్టలతో అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణంలో దుకాణాలు కిక్కిరిశాయి.



పంట పరిశీలించి సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు

మినుములో రసాయన మందులు తగ్గించాలి

ప్రజాశక్తి-చల్లపల్లి : ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తలు స్థానిక మొవ్వ మండలంలోని కోసూరు గ్రామంలో మినుము పంటను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్ణా జిల్లాలో అన్ని ప్రాంతాలలో మినుము పంటకు అధికముగా రసాయన మందులతో పాటుగా బలం మందులను కలిపి పిచికారీ చేస్తున్నారని, వీటిని అధిక మోతాదులో వినియోగించడం ద్వారా పైరు రొట్టగా పెరిగి పూత రావడం ఆలస్యమవుతోందని కషి విజ్ఞాన కేంద్రం సమన్వయ కర్త డా సుధా రాణి రైతులకు వివరించారు. చీడపీడల నివారణకు సూచించిన రసాయన మందులు కూడా నిర్దేశించిన మోతాదులోనే పిచికారీ చేసుకోవాలని మోతాదుకు మించి కానీ తక్కువ మోతాదు కానీ పిచికారీ చేయకూడదు అని తెలియచేసారు. తెల్లదోమ యాజమాన్యంలో అధిక మోతాదులో రసాయన మందులను పిచికారీ చేయడం వలన మినుములో పేనుబంక మరియు ఎర్ర నల్లి ఉధతి పెరుగుతుందని డా. సుధా రాణి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డా. రేవతి మరియు డా. వెంకటలక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

లక్ష్మణరావును గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-గన్నవరం : పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ శనివారం ప్రజా సంఘాల నాయకులు గన్నవరం పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను, ఉద్యోగులను కలుసుకొని లక్ష్మణరావుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సూరగాని సాంబశివరావు, మిరప నాగేశ్వరరావు, కళ్ళం వెంకటేశ్వర రావు, ఏసుదాసు, పాల్గొన్నారు. చిన్న అవుటపల్లి గ్రామంలో ఆంజనేయులు తాతబ్బాయి ఇంటికి వెళ్లి పట్టభద్రులను కలిశారు. సమస్యలపై పనిచేసే లక్ష్మణరావుకు మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవిలో కృష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గానికి పిడిఎఫ్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న కేఎస్ లక్ష్మణ్ రావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజాసంఘాల నాయకులు మోపిదేవి మండలంలో ఓటర్లను అభ్యర్థించారు. మోపిదేవి మండల సిఐటియు కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, కౌలు రైతు సంఘం నాయకులు మండల సిపిఎం కమిటీ సభ్యులు మరిదు సురేష్ బాబు, బెజవాడ నాగేశ్వరావు రామారావు, కొమ్ము జయ, పులివర్తి నాగమల్లేశ్వరరావు తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు. **ప్రజాశక్తి - గుడివాడ :** కెఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా సంఘాలు అలాగే దళిత వర్గాల ఐక్యతతో గెలిపించాలని ఆదిమాంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు, మాల మహానాడు రాష్ట్ర అధ్య క్షుడు పొంగులేటి జయరాజు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు, ఉపాధ్యాయుల సమస్యలపై గత 15 సంవత్సరాల నుండి లక్ష్మణరావు పోరాడుతున్నారన్నారు.



గన్నవరం మండలంలో...



మోపిదేవి మండలంలో...



గుడివాడలో మాట్లాడుతున్న పొంగులేటి

తడి,పొడి చెత్తపై కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా ఇళ్ల యజమానులు అందించేందుకు సహకరించాలని కార్యదర్శి ఏజీఎల్ నరసింహారావు అన్నారు. గ్రామంలో అన్ని ఇండ్ల యజమానులకు శానిటేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది మరియు డ్వాక్రా విఓల ద్వారా అవగాహన కరపత్రాలను శనివారం పంపిణీ చేశారు .



ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గన్నవరం : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికలకు నియోజకవర్గంలో దాదాపు ఏర్పాట్లు పూర్తయ్యాయి. నాలుగు మండలాల్లోని 14 పోలింగ్ కేంద్రాలను అధికారులు సందర్శించారు. ఆయా కేంద్రాల్లో సిబ్బంది, ఓటర్లకు వసతుల కొరత లేకుండా తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బంది, క్షేత్రస్థాయి అధి కారులకు శిక్షణ కూడా ఇచ్చినట్లు తహసీల్దార్ వెంకట శివయ్య తెలిపారు. విజయవాడ రూరల్లో లోని రామవర ప్పాడు ఎంపీయూపీ పాఠశాలలో రెండు, ఎంపీ ఎలిమెంటరీ స్కూల్లో ఒకటి, ప్రసాదంపాడు ఏపీ సీడ్స్ భవనంలో ఒకటి. నున్న జడ్పీ ఉన్నత పాఠశాలలో మరో పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. గన్నవరంలోని బాలుర జడ్పీ ఉన్నత పాఠశాలలో నాలుగు కేంద్రాలు. బాపు లపాడులో మూడు ఉంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను కేటాయించారు.

ఓటర్ల వివరాలు : గన్నవరం మండలంలో 3528 ఓట్లు, బాపులపాడు మండలంలో 2628 ఓట్లు, ఉంగుటూరు మండలంలో 1234 ఓట్లు, విజయవాడ రూరల్ మండలంలో 4881ఓట్లు ఉన్నాయి.

ఘనంగా అంగలూరు బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరు ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల 79వ వార్షికోత్సవానికి డిఇఓ పి.వి.జే రామారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు గేమ్స్ ,సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ మొదలగు అన్ని విషయాలలో ముందంజలో ఉండి విజయం సాధించాలని ఆకాంక్షించారు. హెచ్ఎం జగన్‌మోహన్ రావు, ఉయ్యూరు డివైఈవో పద్మారాణి, ఎంఈఓ 2 జి గోపాలరావు, గ్రామ సర్పంచ్ సర్పంచ్ మేడేపల్లి రవి కుమార్ , ఉప సర్పంచ్ త్రిపురనేని సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్లేట్లు పంపిణీ : అంగలూరు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం కొరకు 50 స్టీల్ ప్లేట్స్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ లైన్స్ సభ్యు రామకష్ణ, చిట్టిబాబు, ఉపాధ్యాయ పాల్గొన్నారు.

నేడు యంత్ర ప్రతిష్ట మహోత్సవం

ప్రజాశక్తి మోపిదేవి : సష్టిలో కదిలే వాటిపై దృష్టి పెట్టి అధ్యయనం చేయడాన్ని చలాచల సంప్రదాయంగా కైవల్యాశ్రమ చలాచల భోదోపదేశ గురువులు విద్యాసాగర్ స్వామి పేర్కొన్నారు. చల్లపల్లి మండలం పాగోలు గ్రామంలో చలాచల బోద వ్యవస్థా పకులు నిర్భయానంద స్వామి ఆశ్రమ ప్రాంగణంలో ఆదివారం కమలాత్మిక సహిత అచలేశ్వర పంచాయతన యంత్ర ప్రతిష్ట గురుదేవులు విద్యాసాగర్ స్వామి పర్యవక్షణలో అత్యంత వైభవంగా జరుగుతోంది. ఈ సంద ర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నేటి సమాజంలో జన్మనిచ్చిన తల్లిదండ్రులను చక్కగా చూసుకుని గురువులను గౌరవించిన వాళ్లు చర మాంకంలో పరబ్రహ్మలో ఐక్యమవు తారని ఉపదేశం చేశారు. ప్రతిష్టా కార్యక్రమాల సందర్భంగా పదివేల మందికి పైగా భారీ అన్నదా నానికి ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్లు ట్రస్టీ మేకా సత్యనారాయణప్రసాద్ ఆలియాస్ బంగారుబాబు, మేనేజింగ్ ట్రస్టీ చాపరాల గాంధీ ప్రసాద్, ట్రస్టీలు మేకా బేబీ సరోజిని, వక్కలగడ్డ దుర్గాప్రసాద్, వేముల మైధిలి రాణి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరుగు తున్నాయి.



బంగారుబాబు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు : చల్లపల్లి మండల పరిధిలోని పాగోలులో ఉన్న శ్రీకైవల్యాశ్రమ చలాచల బోధోపదేశ మందిర ప్రాంగణంలో శ్రీ కమలాత్మికా సహిత అచలేశ్వర పంచాయతన ప్రతిష్టా మహెూత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం మండప పూజలు, దశ మహా విద్య మంత్ర అనుష్టానములు, అగ్నిముఖం, ఘటాభిషేకం, మన్యు పాశుపత హెూమం, త్రింశతి పాశుపత హెూమం, శ్రీచక్రార్చన, సాయంత్రం శాలార్చన, శయ్యాధి వాసము, ధాన్యాధివాసము, పుష్పాధివాసము, నిద్రాకలశావాహన, ప్రాసాదాధివాసం తదితర అధివాస పూజలు, హెూమాలు ప్రాతూరి విద్యాసాగర్ గురూజీ పర్యవేక్షణలో డా.వడ్లమాని సుబ్రహ్మణ్య అవధాని, వడ్లమాని కేదారశర్మల నేతత్వంలో జరిగాయి. ఆలయ మేనేజింగ్ ట్రస్టీ చాపరాల గాంధీప్రసాద్, ట్రస్టీ మేకా సత్యనారాయణ ప్రసాద్ (బంగారుబాబు), వక్కలగడ్డ దుర్గాప్రసాద్ దంపత్ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుంకు మార్చనలో మహిళలు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ : ఈ సందర్భంగా అచలేశ్వర పంచాయతన పూజావిధానం పుస్తకావిష్కరణ జరిగింది. విశాఖపట్నం సాయి గోకుల గురుదత్త విహార్ ఆశ్రమ పీఠాధిపతి సద్గురు సాయి సుధాకర పూర్ణానందస్వామి పుస్తకావిష్కరణ చేశారు. ప్రతిష్టా మహెూత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చిన పూర్ణానందస్వామికి విద్యాసాగర్ గురూజీ నేతత్వంలో ట్రస్టీలు, భక్తులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్వామికి పాదపూజ చేయగా, అనుగ్రహ భాషణ చేశారు.

మెరుగైన ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి ఉయ్యూరు : సమాజంలో అట్టడుగున వెనుకబడి ఉన్న పిల్లల సంక్షేమం, అభివృద్ధి సాధనకు వారి లో అక్షర జ్యోతి వెలిగించి మెరుగైన అభ్యసన ఫలితాలు వచ్చేలా ప్రతి అంగన్వాడీ కార్యకర్త కృషి చేసినప్పుడే సమాజంలో అభివృద్ధి కన్పిస్తుందని జిల్లా ట్రైబల్ ఆఫీసర్, సమ గ్ర శిక్షణ జిల్లా అధనపు కో-ఆర్డినేటర్ ఫణి ధూర్జటి సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజుల జ్ఞాన జ్యోతి సర్టిఫికెట్ కోర్సులో భాగంగా 4వ రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల మధ్య వయస్సులో పిల్లల మెదడు 85 శాతం వృద్ధి చెందుతుందని ఈ తరుణంలో పిల్లల సమగ్ర అభివృద్ధికి ఈశిక్షణ ఉపయోగపడుతుందన్నారు. మండల విద్యాశాఖ అధికారి బి సుధారాణి మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను అంగన్వాడీ కేంద్రాలలో అమ లుచేసి పిల్లల అభివృద్ధి, శారీరక, మానసిక వికాసానికి బాటలు వేయాలన్నారు. అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్యాంసుందరరావు, ఏఎస్ సుభాన్, రాంబాబు, డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్ పీవీ రమణ, అబ్దుల్ హబీబ్, హరిబాబు, బేబి సరోజిని పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, మహిళలు

మహిళా సాధికారతే లక్ష్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : మహిళా సాధికారతే యూనియన్ బ్యాంక్ లక్ష్యం అని బ్యాంక్ రీజినల్ హెడ్ కె.వెంకట్రావు అన్నారు. పోరంకిలోని యూనియన్ బ్యాంక్ ఎం.ఎం.ఎస్.బ్యాంక్‌లో శనివారం డ్వాక్రా రుణాలు, ఎస్.జీ.హెచ్ రుణాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఖాతా దారుల సేవలో ముందుంటుందని అన్నారు. రానున్న కాలంలో కూడా మహిళలకు సంబంధించి రుణాలను అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు తాతాజీ, చంద్రశేఖర్ పలువురు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

లేగ దూడల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి - వత్సవాయి : పెనుగంచిప్రోలు ప్రభుత్వ పశు వైద్యశాలలో గన్నవరం ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన దూడల యజమానులను ఎంపిక చేసి బహుమతులు అందించారు. ఈవో డాక్టర్ శ్రీనివాసులు, అందరూ నందిగామ డిడి డాక్టర్ మోజేష్ వెస్లీ, ఏడి డాక్టర్ వెంగళరావు, పశు వైద్యాధికారులు అనిల్, అర్చన పెద్ద ఎత్తున పశుపోషకులు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై ప్రత్యేక డ్రైవ్

ప్రజాశక్తి - చందర్లపాడు : చందర్లపాడు, ముప్పాళ్ల, బొబ్బెళ్లపాడు గ్రామాల్లో పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు శని, ఆదివారాల్లో చెత్త ఏరివేతపై ప్రత్యేక కార్యక్రమం జరుగుతుందని కార్యదర్శి ఎం.సాయిరామ్ తెలిపారు. గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రం పనిచేస్తుందని ఆ చెత్తను అక్కడికి చేరవేసేలా ఏర్పాట్లు చేశామని ఇంటింటికీ తిరిగి అవగాహన పెంచేలా తడి, పొడి చెత్తను తీసుకెళ్లి సంపద కేంద్రంలో వేస్తామని అక్కడ సేంద్రీయ ఎరువు తయారవుతుందని దానిపై అవగాహన కల్పిస్తున్నామని, ఎంపిడిఒ ఎస్.వి.నాంచారయ్య ఇఒపిఆర్‌డి పి.యేసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు క్లాప్ మిత్రాలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ప్రజాశక్తి - మైలవరం : కులం, మతం ప్రతిభకు అడ్డు కాదని పట్టుదల క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని స్థానిక ఎంఎల్ఎ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల 27వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఎల్ఎ వసంత మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన బాలిరెడ్డి అమెరికా వెళ్లినప్పటికీ మాతృభూమిని మరవకుండా సేవలందించారన్నారు. ఆయన సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఎల్‌బిఆర్‌సిఇ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీగా మార్చే క్రమంలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.సుబ్రహ్మణ్యం, ప్రవాస భారతీయులు డాక్టర్ లకిరెడ్డి హనీమిరెడ్డి, కళాశాల గౌరవ చైర్మన్ కో ఫౌండర్ లక్కిరెడ్డి జయప్రకాశ్ రెడ్డి, లయన్ ఎస్.వి.ఎన్.నివృత్తరావు, కళాశాల ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ అప్పారావు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి సర్వం సిద్ధం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ముక్త్యాలలో గల శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రం మహాశివరాత్రి సందర్భంగా ఆలయాని సిబ్బంది సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శ్రీ కోటి లింగ హరిహర మహాక్షేత్రం విశిష్టత ఈ క్షేత్రానికి క్షేత్ర పాలకులుగా ఈశాన్య మూల కోనేటి రాయుడు స్వామి వారు శ్రీదేవి, భూదేవి సతీ సమేతంగా కొలువై ఉన్నారు. ఈ క్షేత్ర పాలకునికి ప్రధాన అర్చకులు విఖానాసచార్యులు మాట్లాడుతూ ఈ క్షేత్రంలో నవగ్రహ మండపం, నంది మండపాలున్నాయి. ప్రధాన అర్చకులు మణికంఠ శ్రీనివాస శర్మ వివరాలు తెలిపారు.

అడ్డగోలు దోపిడీకి చిరునామా విఎంసి !

విజయవాడ నగరపాలక సంస్థ పాలనా తీరు అస్తవ్యస్తంగా తయారయింది. అడ్డగోలు దోపిడీకి కేరాఫ్‌గా మారింది. అయినకాడికి దోచుకోవడమే పలువురు ప్రజాప్రతినిధుల పనిగా తయారయింది. ప్రజల సొమ్మును హారతి కర్పూరంలా దిగమింగుతున్నారు. బినామీల అవతారం ఎత్తి సివిల్ వర్క్స్ చేయించడం, వీటికి సంబంధించిన కోట్లాది రూపాయల బిల్లులను రెండో కంటికి కూడా తెలియనీయకుండా, అధికారులపై వత్తిడి తీసుకొచ్చి డ్రా చేయించుకోవడం సర్వ సాధారణమైందనే చర్చ నడుస్తుంది. నిబంధనలకు తిలోదకాలిస్తూ బిల్డింగ్ ప్లాన్ల మంజూరు దగ్గర, ఏరియాల వారీగా, శాఖలు, వ్యాపారాలు ఇలా ప్రతి రంగం నుంచి భారీ మొత్తంలో ముడుపులు వసూలు చేయించే దానిలో నగరంలోని ఒకరిద్దరు ప్రజాప్రతినిధులు పోటీలు పడుతున్నట్లు జోరుగా కథనాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విఎంసి పరిధిలో వివిధ రంగాలను టార్గెట్‌గా చేసుకొని అయిన కాడికి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరొక వైపున నగరానికి చెందిన ప్రజాప్రతినిధులు, కౌన్సిల్‌లోని పాలకవర్గం, ప్రధాన ప్రతిపక్షం ప్రజల సమస్యలు, వారి భారాలు, నగరాభివృద్ధిని గాలికొదిలేశారనేదానికి తిష్టవేసిన ప్రజాసమస్యలే నిదర్శనమని చెప్పక తప్పదు. నగర పాలక సంస్థ ఆర్థిక పరిస్థితి రోజురోజుకు చితికిపోతున్నా...దాని మెరుగుదలకు కృషి చేయకపోగా, మరింత కుంగదీసే విధంగా వీరి వ్యవహారాలు జోరుగా నడుస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి విఎంసికి వివిధ రూపాల్లో న్యాయబద్ధంగా రావాల్సిన వందల కోట్ల గ్రాంట్లు, నిధులను తమకున్న పలుకుబడితో పోట్లాడి తీసుకురావాల్సిన ప్రజాప్రతినిధులు ఈ ఏడెనిమిది మాసాల వ్యవధిలో వారి కార్యకలాపాలు ఆదిశగా మచ్చుకైనా కనిపించడం లేదని విఎంసి ఖజానా తీరే తేటతెల్లం చేస్తుంది. విఎంసి రాబడికి– ఖర్చులకు పొంతనే ఉండటం లేదు. దీనిని బ్యాలెన్స్ చేసే నాధుడే కనిపించకపోగా, అందిన కాడికి వివిధ రూపాల్లో

వీక్షణం

దోచుకోవడమే కొందరు పనిగా పెట్టుకున్నారు. "విఎంసి బాధ్యత తమకు సంబంధం లేదు" కానీ... "విఎంసిదంతా తమకే సొమ్ము కావాలి" అన్న రీతిలో పలువురు ప్రజాప్రతినిధులు అడ్డగోలుగా వ్యవహారాలు నడుపుతున్నారు. అధికారుల మెడపై కత్తిపెట్టినట్లు వారికి కావాల్సిన లావాదేవీలన్నీ రెండో కంటికి కూడా కనపడకుండా చకచక చేసుకొనిపోతున్నారనే చర్చ అటు అధికార, విపక్షాల్లో జోరుగా జరుగుతుంది. వీటిని నియంత్రణ చేసి, అడ్డుకట్ట వేయాల్సిన ఉన్నతాధికారగణం ప్రేక్షకపాత్ర వహించడమే గాక, కొన్ని సందర్భాల్లో ప్రజాప్రతినిధుల అడ్డగోలు వ్యవహారాలు సునాయాసంగా చక్కబెట్టుకోవడానికి తోడ్పతున్నాయనే విమర్శ లేకపోలేదు. బినామీలుగా అవతారం ఎత్తి, వారి తైనాతీల కాంట్రాక్టర్లను అడ్డపెట్టుకొని పెద్ద పెద్ద సివిల్ వర్క్స్ చేయించడం, వీటికి సంబంధించిన భారీ మొత్తంలోని బిల్లులను అధికారులపై వత్తిడి తీసుకొచ్చి రెండవ కంటికి కూడా తెలియనీయకుండా డ్రా చేయించుకోవడం సర్వసాధారణమైందని కార్పొరేటర్లలో జోరుగా ప్రచారం జరుగుతుంది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని వివిధ సివిల్ వర్క్స్ చేయించే దానిలో టెండర్ ప్రక్రియకు తిలోదకాలిచ్చి, యధేచ్ఛగా అడ్డగోలుగా వర్క్స్ చేయిస్తున్నారనే చర్చ కొందరు కాంట్రాక్టర్లే బహిరంగంగా వ్యక్తం చేస్తున్నారు. మరొక వైపున ప్రజలు ఇబ్బందులు పడుతున్నా...వారి గురించి పట్టించుకునే నాధుడే కనిపించలేదు. నగరంలో వివిధ వృత్తులపై ఆధారపడి జీవించే లక్షలాది పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు పీకల్లోతు కష్టాల్లో ఉన్నారు. వీరికొచ్చే రాబడి కన్నా...ఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి. పన్నుల భారం దగ్గర నుంచి విద్యుత్ చార్జీల బాధుడు, ఉండటానికి సొంత గూడు, జాగా లేకపోవడం, సరైన పని దొరకకపోవడం, అరకొరగా ఉన్నా కూలి గిట్టుబాటుకాకపోవడం, ఆకాశాన్నంటుతున్న ధరలు, సంక్షేమ పథకాలు పేదల చెంతకు చేరకపోవడం,ఆదుకునే నాధుడే లేకపోవడం ఇత్యాధి సమస్యల సుడిగుండంలో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజాసమస్యలను గాలికొదిలేసి, వారి ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు ఈ కొద్ది కాలంలోనే ముడుపుల రూపంలో కోట్లకు పడగలెత్తుతున్నారనే చర్చ లేకపోలేదు. దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే సామెత మాదిరి... అధికారాన్ని ఒక ఆయుధంగా చేసుకొని అయిన కాడికి దండుకోవడమే ప్రజాప్రతినిధుల పనిగా తయారయిందనే చర్చ బహాటంగా వినిపిస్తుంది.

- విహెచ్ఆర్

ఉత్సాహంగా పిల్లల పండుగ

ప్రజాశక్తి - తిరువూరు : పిల్లల అభ్యున్నతి మూడు అంశాలపైన ఆధారపడుతుంది. జ్ఞాపకశక్తి, సృజనాత్మకత, పరిసరాలు, ఈ మూడింటి నుంచి సమపాళ్ళలో పొందలేని పిల్లలు ఆ మేరకు అసమగ్రంగా మిగిలి పోతున్నారు. సెల్‌ఫోన్లు విద్యార్థులకు అందు బాటులో రావడం వల్ల పిల్లల ఆలోచనపై ఏయే అంశాలు ఎలాంటి ప్రభావాలు ఎంత మేరకు చూపుతున్నాయో అంచనా వేయడం కష్టంగా మారింది. సమాజం నుంచి, పరిసరాల నుంచి నేర్చుకోగలిగింది కూడా వెనకబడిపోతుంది. ఈ కాలంలో విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీ సేందుకు తిరువూరు బాలోత్సవం పిల్లల పండుగను నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో మూడో పిల్లల పండుగను తిరువూరు శ్రీ వాహిణి ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో శనివారం విజయవంతంగా నిర్వహించారు. నోబుల్ బహుమతి గ్రహీత, భారతరత్న డాక్టర్ సి.వి.రామన్ వేదికకు నామకరణం చేశారు. జానపద నృత్యాలు, సినీ గేయాల గ్రూపు డాన్సు, జూనియర్, సీనియర్ విభాగాల్లో వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్, కోలాటం, వక్తృత్వ, మట్టి బొమ్మలు, వేస్టు పరికరాలతో వస్తువుల తయారీ వంటి పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొని తమలోని దాగివున్న కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. వాతావరణ కాలుష్యంతో జరగనున్న ప్రమాదాలను, అంతరించిపోతున్న భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను, అన్ని మతాలు కలిసికట్టుగా ఉంటే వచ్చే ఉపయోగాలు తదితర సన్నివేశాల దృశ్యాలను విద్యార్థులు ద్వారా జానపద నృత్యాలు ద్వారా ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఉపయోగించి పనికిరానివని పడేసిన వస్తువులతో పనికొచ్చే వస్తువులను తయారు చేసిన విద్యార్థుల కళా నైపుణ్యానికి వెలకట్ట లేనిది.

విద్యార్థుల్లో చురుకుదనం పెరుగుతుంది
మండల విద్యాశాఖ అధికారి

వివిధ ప్రాంతాల నుంచి, విభిన్న నేపథ్యాల నుంచి, బహుళ సంస్కృతుల నుంచీ ఎదుగు తున్న పిల్లలందరూ ఒక్కచోట చేరి ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగేందుకు అవకాశం ఉంటుందని, పోటీతత్వంతో చొరవ, చురుకుదనం పెరుగుతాయని మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్యామ్ సుందరరావు పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు.

2552 మంది విద్యార్థులు పోటీలకు హాజరు

తిరువూరు నియోజకవర్గం జరిగిన బాలోత్స పిల్లల పండుగకు మొత్తం 70 ప్రభుత్వ ప్రయి వేట్ పాఠశాలల నుండి 2552 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయనీయులు, తల్లిదండ్రులు హాజరవడంతో పిల్లల పండుగ సందడి సందడిగా జరిగింది. వచ్చిన ప్రతి ఒక్కరికి బాలో త్సవ కమిటీ భోజన సదుపాయం కల్పించింది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు, మెడల్, సర్టిఫికెట్లను అందజేశారు. తిరువూరు బాలోత్సవ కమిటీ కన్వీనర్ ఎం హరికష్ణ, కోశా ధికారి కడిమి పాపారావుతో పాటు ప్రజా సంఘాల నాయకులు ఎల్.గంగాధర్, ఎం.నాగేంద్రప్రసాద్, ఎ.రవి, బి.వెంకటేశ్వరావు ఎం.సుధాకర్, పి.శరత్ బాబు, పి.శోభన్ బాబు, ఎం.రాం ప్రదీప్, పి.సీనయ్య, పంతంగి శ్రీనివాసరావు, కె.వెంకటరత్నం, చెరుకు సత్యనారాయణ, మోహన్ కృష్ణ, తదితరులు కార్యక్రమం విజయవంతనికి కృషి చేశారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు



ఆకట్టుకున్న కోలాట నృత్యం



జానపద నత్య ప్రదర్శనలో బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు





వారు తయారు చేసిన వస్తువులు ప్రదర్శిస్తున్న విద్యార్థులు